# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 100 | బుధవారం 9-04 -2025 | పేజీలు : 12 | వెల-6


## సింగపూర్ బయల్దేరిన పవన్ కల్యాణ్



సింగపూర్ లో అగ్నిప్రమాదం

గాయపడిన పవన్ తనయుడు

మార్క్ శంకర్

అందరి ఆశీస్సులతో తన కుమారుడు

కోలుకుంటున్నాడన్న పవన్

2లో

## ఏపీలో ఈ నెల 15 నుంచి
## వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

ఇంటింటికీ మన మిత్ర

వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది

పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు అప్పగింత

2లో



## తెలంగాణాలో కొత్త రిజిస్ట్రేషన్ పద్ధతి
## మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

ములుగు ఏప్రిల్ 8
పల్లె వెలుగు

తెలంగాణాలో రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్ విధానంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా



2లో




## నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి..

# మున్సిపల్ క మిషనన్లు

వివరాలు 2లో



నంద్యాలలో సెల్లార్లు, డి వేషన్స్ లేవంటా.

ఒక్క సెల్లార్లు లేవంటా...డి వేషన్ లు లేకుండా కట్టలేదట.

ఆ స్థలం యజమానిపై టౌన్ ప్లానింగ్ అధికారులు కక్ష సాధింపు ఎందుకో.

ఆ అయిదు మంది బడాబాబుల మెప్పుకోసమేనా.

అన్ని అనుమతులు ఉన్న నిలిపేందుకు ప్రయత్నం.

పిర్యాదు ఎవరు చేశారో చెప్పలేని అధికారులు.

రెండేళ్ల క్రితం ఏసీబీ అధికారులు గుర్తించిన వాటిపై నేటికీ చర్యలు శూన్యం.

నంద్యాల ఏప్రిల్ 8, పల్లె వెలుగు



## పరామర్శలో అరాచకం
# జగన్ పర్యటనలో హైడ్రామా

జగన్ పర్యటనలో హైడ్రామా

పరామర్శకు వెళ్లి.. బల ప్రదర్శన

హెలిప్యాడ్ వద్ద వైసీపీ శ్రేణుల ఇష్టారాజ్యం

బారికేడ్లు విరిచి.. పోలీసులను పక్కకు తోసి..

హెలికాప్టర్ చుట్టూ మూగిన వైనం

పైలెట్ బ్యాగ్ తస్కరణ?

భద్రతా వైఫల్యంగా చిత్రీకరించే కుట్ర!?

విండ్‌షీల్డ్ దెబ్బతిన్నదని వెల్లడి

అదే నిజమైతే.. హెలికాప్టర్ ఎలా ఎగిరింది?

రోడ్డు మార్గంలో బెంగళూరుకు జగన్

2లో


స్వీయ నియంత్రణ లేదు. క్రమశిక్షణ అసలే లేదు. పోలీసులన్నా లెక్కలేదు. అంతా అడ్డగోలుతనం! వెరసి... మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ 'పరామర్శ యాత్ర' ఒక అరాచక పర్వాన్ని తలపించింది. చేయాల్సిందంతా చేసి... 'పోలీసులు తగిన భద్రత కల్పించలేదు. హెలికాప్టర్ విండ్‌షీల్డ్ దెబ్బతినడంతో జగన్ రోడ్డు మార్గాన వెళ్లాల్సి వచ్చింది' అంటూ హైడ్రామాకు తెరలేపారు. విండ్‌షీల్డ్ దెబ్బతినడం నిజమే అయితే... మరమ్మతులు చేయకుండా మళ్లీ గాలిలోకి ఎగిరే అవకాశమే లేదు. కానీ... జగన్‌ను అక్కడ వదిలేసి, పైలట్ ఎంచక్కా బెంగళూరుకు వెళ్లిపోయాడు. ఒకవేళ నిజంగానే దెబ్బతిని ఉంటే... దానికి కారణం, వైసీపీ నేతలు, కార్యకర్తల అడ్డగోలుతనం, అరాచకమే! శ్రీసత్యసాయి జిల్లా జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని మంగళవారం జగన్ పరామర్శించారు. జగన్ పర్యటన నేపథ్యంలో.. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్యనేతలు భారీగా జన సమీకరణ చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలి వచ్చారు. వచ్చిన వాళ్లు పద్ధతిగా ఉన్నారా



### అంతా పథకం ప్రకారమేనా...

'భద్రతా వైఫల్యం' అంటూ ప్రభుత్వంపై నిందలు వేసేందుకు వైసీపీ నేతలు పథకం ప్రకారం నడుచుకున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. జగన్ వచ్చింది... హత్యకు గురైన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు! అక్కడ ర్యాలీలు, సభలూ నిర్వహించలేదు. అయినా సరే... హెలిప్యాడ్ వద్దకు కూడా కార్యకర్తలను తరలించారు. పోలీసులు హెలిప్యాడ్‌లోకి అనుమతి పొందిన వైసీపీ ముఖ్యనాయకులను మాత్రమే పంపించారు. కానీ జగన్ హెలికాప్టర్ ల్యాండ్ అవ్వగానే వందలమంది కార్యకర్తలు దూసుకెళ్లారు.

## పీ4 పటిష్ఠ అమలుకు
# ప్రత్యేక సొసైటీ



చైర్మన్‌గా సీఎం, వైస్ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం

మార్గదర్శులను గుర్తించే బాధ్యత కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలకు

సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని విస్త ృతపరిచేలా పటిష‘ వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. పీ4 అమలు కోసం రాష్ట్రస్థాయి సొసైటీని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సొసైటీకి ముఖ్యమంత్రి చైర్మన్‌గా, డిప్యూటీ సీఎం వైస్‌చైర్మన్‌గా వ్యవహరిస్తారు. అలాగే, సీఈవో, డైరెక్టర్, వారికి అనుసంధానంగా కాల్‌సెంటర్, టెకీల బ ృందం, ప్రోగ్రాం బ ృందం, వింగ్ బ ృందం ఉంటాయి. జిల్లాస్థాయిలో కమిటీకి జిల్లా మంత్రి చైర్మన్‌గా, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే చైర్మన్‌గా ఉంటారు. గ్రామ, వార్డు విభాగాల్లో సచివాలయాలకు పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఆ బాధ్యతలు చూస్తారు. రాష్ట్రస్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతిజిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరు, ఎంత మొత్తం ఇచ్చారు, ఇంకెంత సాయం బంగారు కుటుంబాలకు అవసరం అనే విషయాలన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరిస్తే పథకం అమలు పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. టార్గెట్ 5 లక్షల కుటుంబాలు

# నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి..

# మున్సిపల్ క మిషనన్ లు





నంద్యాల మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మరో చరిత్ర స ృష్టిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణం చేపడుతున్న ఒక నిర్మాణాన్ని బడాబాబుల మెప్పుకోసం నిలిపివేయడానికి ప్రయత్నిస్తున్నారు.పిర్యాదు ఎవరు ఇచ్చారో చెప్పకుండా,ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వచ్చామని చెప్పడం విశేషం.వారి మాటల్లో కారణం అడిగి తెలుసుకుంటే గుండె పోటు వచ్చే మాట విని నిజంగా గుండె పోటు వచ్చిన పని అయింది.డి వేషన్ లేకుండా, సెల్లార్ కడుతున్నారని పిర్యాదు రావడంతో పరిశీలించడానికి వచ్చామని సదరు అధికారి చెప్పడం విశేషం.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం బేకర్స్ పార్క్ ఎదురుగా సందీప్ నాయుడు అనే వ్యక్తికి 9 సెంట్లు స్థలం ఉంది.గతంలో ఆ స్థలంలో కొంత భాగం మాస్టర్ ప్లాన్లో ఉందని ప్రజలకు అవసరాల మేరకు రోడ్డు వేయాలని అందుకు స్థలానికి స్థలం ఇస్తామని అధికారులు అప్పట్లో చెప్పారు.ఈ విషయంపై కౌన్సిల్ లో చర్చ జరిగింది.కొద్ది రోజుల తర్వాత కొత్త మాస్టర్ ప్లాన్ లో రోడ్డు లేకపోవడంతో మరలా ఆ ఆటల వివాదం కౌన్సిల్లో రావడం ఒక సారి వచ్చిన అంశం రెండవసారి పెట్టడంతో కౌన్సిల్ సభ్యులు వ్యతిరేకించారు.అయినప్పటికీ ఆ స్థలం యజమానులు స్థలానికి స్థలం ఇవ్వాలని చెప్పడంతో అధికారులు మొదట్లో ఒప్పుకున్నా కోట్లు విలువ చేసే స్థలం ఇచ్చే పరిస్థితుల్లో మున్సిపాలిటీ లేదు.గతంలో ఎన్నడు లేని విధంగా అధికారులు వేకువ జామున పోలీసుల ఆధ్వర్యంలో ఆ స్థలంలో ఉన్న హెూటల్ ను పగల గొట్టిన విషయం విదితమే.ప్రస్తుతం ఆ స్థలం యజమానులు విజయవాడ డి.టి. పి.సి.అనుమతులు తెచ్చుకోవడంతో ఆ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు.కొందరు బడాబాబులు ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా వెనకుండి ప్రజాప్రతినిధుల ద ృష్టికి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.ప్రజలతో నేతలు చెడ్డ కాకుండా అధికారులపై వత్తిడి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.పిర్యాదు ఎవరు ఇచ్చారో చెప్పారు కుంటి సాకులు చూపెడుతూ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి రావడం విశేషం.అధికారులు చెప్పిన విధంగా ఆలోచిస్తే నంద్యాలలో సెల్లార్లు కు అనుమతులు ఉన్నాయా లేవా,అనుమతులు లేకుండా సెల్లార్ లు ఎన్ని ఉన్నాయో అధికారులకు తెలియదా.అనుమతులు ఇచ్చిన వెళ్ళరు ఎన్ని ఉన్నాయో చెప్పగలరా.అలాగే డి వేషన్ లేకుండా నంద్యాలలో నిర్మాణాలు లేవా.ఇవన్నీ పక్కన పెడదాం రెండేళ్ల క్రితం సాక్షాత్తు ఏసీబీ అధికారులు నంద్యాలలో పర్యటించి దాదాపు 45 నిర్మాణాలు అనుమతులు లేవని మీడియా ముందు చెప్పిన విషయం విదితమే.నటి నుంచి నేటి వరకు ఏసీబీ గుర్తించిన వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పగలరా.మరో విశేషం ఏమంటే మున్సిపల్ కార్యాలయం ప్రహరీ గోడను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్ నిర్మించుకున్న అధికారులకు కనిపించలేదా,రైతునగర్ లో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమతులు లేకుండా ఇంటిని నిర్మిస్తున్నారని అధికారులు వెళ్లడంతో కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి మిద్దె పై పురుగుల మందు తాగుతానని చెపుతూ అధికారుల పేర్లు మీడియా ముందు చెప్పి 10 లక్షలు లంచం ఇచ్చానని చెప్పినా అధికారులపై చర్యలు లేవు.ఇటీవల మహానంది కి వెళ్ళే మార్గంలో నాగుల కట్ట వద్ద ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమతులు లేకుండా ఇల్లు కడుతున్నారని సాక్ష్యాలతో సహా చూపెట్టిన కేవలం నోటీసుకు పరిమితం అయ్యారు కానీ చర్యలు లేవు.ఇల్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నా ఈ స్థలం యజమానిపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు కక్ష కట్టారు అర్థం కాని పరిస్థితి.ఈ స్థలం వెనుక 27 సెంట్లు వక్ఫ్ బోర్డ్ కు చెందిన స్థలమని కొందరు మైనార్టీ నాయకులు కలెక్టర్ కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే.అధికారులు విచారణ చేయకుండా ఆ స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారు.ప్రస్తుతం ఆ స్థలం వెనుక రెండు సెంట్లలో కడుతున్న భవనానికి సెల్లార్ అనుమతులు ఉన్నాయా,ఆ భవనం నిర్మాణం సమయంలో సెల్లార్ కడుతున్న అధికారులు ఎందుకు నిర్మాణాన్ని ఆపలేకపోయారు.గతంలో రైతునగర్ వెళ్ళే రహదారిలో వక్ఫ్ బోర్డు స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారని కొన్ని నిర్మాణాలు పడగొట్టారు ఇప్పుడు నిర్మాణాలు పూర్తి అయినా అటువైపు ఎందుకు వెళ్లలేకపోతున్నారు.అలాగే అయోధ్య నగర్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నా అటువైపు అధికారులు ఎందుకు వెళ్లలేకపోతున్నారు.వన్ టౌన్ పరిధిలో నేటికీ కొన్ని బిల్డింగ్ లకు అనుమతులు లేవు,రైతునగర్,జగజ్జని నగర్లో సైతం అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదో తెలియకపోవడం విశేషం.నంద్యాల పరిస్తితి ఎలా ఉందంటే సొంత స్థలంలో నిర్మాణం చేపట్టాలన్న కష్టంగా మారిపోయింది.సామాన్యులకు న్యాయం జరగడం లేదు.బడాబాబుల ప్రాంత నెరవేరుతుందో,బాధితులకు న్యాయం జరుగుతుందో వేచి చూద్దాం.

# తెలంగాణాలో కొత్త రిజిస్ట్రేషన్ పద్ధతి

## మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించారు.

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (%=.ా%), మేడ్చల్ (%=.ా%), మహబూబ్ నగర్ (%=.ా%), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం రోజువారీ పని వేళలను 48 స్లాట్లుగా విభజించినట్లు చెప్పారు. ప్రజలు నేరుగా “రిజిస్ట్రేషన్.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ ” వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు. స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందరాలేలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

**అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం:**

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామన్నారు. ఈమేరకు ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను, సిబ్బందిని నియమించామన్నారు. దీనివల్ల కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట %--% సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేశామన్నారు.

**దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు:**

రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామన్నారు. మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని, ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజుపైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు, సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా లేదా భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతున్నదన్నారు. దీనివల్ల ప్రజల సమయం వ ృధా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారని, దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని, ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ:**

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, ఇటువంటి డబుల్ రిజిస్ట్రేషన్లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నట్లు తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయన్నారు. అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.

# పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలన





**వడగండ్ల వానకు పంట నష్టం పైన ప్రభుత్వానికి నివేదిక.దివాకర టిఎస్ జిల్లా కలెక్టర్**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 8 ( పల్లె వెలుగు )

ములుగు జిల్లాలో సోమవారం కురిసినటువంటి అకాల వర్షాల కారణంగా నష్టపోయినటువంటి పంట క్షేత్ర పరిశీలన చేసి ప్రాథమికంగా గౌరవ కలెక్టర్ ద్వారా నివేదిక ప్రభుత్వానికి పంపించడం జరిగింది. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తీర? అధికారులు మరియు రెవెన్యూ శాఖ ద్వారా టీమ్స్ ఏర్పాటు చేసి నష్టపోయినటువంటి ప్రతి రైతు యొక్క పంట పరిశీలన చేసి డీటెయిల్ రిపోర్ట్ గౌరవ కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది. నష్టపోయినటువంటి ప్రతి రైతు కూడా వ్యవసాయ శాఖ తరపున నష్టపరిహారము అందించే దిశగా వ్యవసాయ శాఖ నివేదిక సమర్పిస్తున్నది కనుక దయచేసి రైతు సోదరులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాం.

# పరామర్శలో అరాచకం

అంటే అదీ లేదు. జగన్ హెలికాప్టర్ దిగింది మొదలు వీరంగం స ృష్టించారు. ఈలలు, కేకలు వేస్తూ భయానక వాతావరణం స ృష్టించారు. జగన్ బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో కుంటిమద్ది సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగారు. ఆ క్షణం నుంచే కార్యకర్తలు పూనకం వచ్చినట్లుగా ఊగిపోయారు. బారికేడ్లను తోసేసి ముందుకు దూసుకుపోయారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులను లెక్కచేయలేదు. వారిపైనా తిరగబడి... తోసుకుని వెళ్లిపోయారు. ఈ పరిణామంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. వైసీపీ శ్రేణులను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు నానా తంటాలు పడ్డారు. అప్పటికే... వైసీపీ కార్యకర్తలు జగన్ హెలికాప్టర్ చుట్టూ మూగారు. హెలికాప్టర్ డోర్లు లాగి, అందులోని పైలట్ బ్యాగ్‌ను తస్కరించినట్లు కూడా తెలుస్తోంది. పోలీసులు అతి కష్టం మీద జగన్‌ను బయటికి తీసుకొచ్చారు. దెబ్బతినడం నిజమా...: పరామర్శ యాత్ర సందరరేగా వైసీపీ ఆడిన డ్రామాలన్నీ కొన్ని గంటల్లోనే బట్టబయలయ్యాయి. “పోలీసులు జగన్ పర్యటనకు అడ్డ తగులుగుతున్నారు. కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. హెలిప్యాడ్‌వద్దకు ఎవరినీ రానివ్వడంలేదు” అంటూ మంగళవారం ఉదయం 11 గంటలకు వైసీపీ ఒక ట్వీట్ చేసింది. ఆ తర్వాత అరగంటలోనే... ‘హెలిప్యాడ్ వద్ద కనీస భద్రత కరువు. జనం తాకిడితో దెబ్బతిన్న హెలికాప్టర్ విండ్ షీల్డ్’ అంటూ మరో ట్వీట్ పెట్టారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకుంటున్నారని వాపోయిందీ వాళ్లే... అడ్డుకోలేక పోయారని నిందించేదీ వాళ్లే. ఇక... ‘విండ్ షీల్డ్ దెబ్బతినింది. దీని వెనుక కుట్ర ఉంది’ అని వైసీపీ నేతలు మరో హైడ్రామాకు తెరలేపారు. హెలిప్యాడ్ చుట్టూ బారికేడ్లు పెట్టి... ఏకంగా 250 మంది పోలీసులను మోహరించినా వైసీపీ కార్యకర్తలు అరాచకంగా వ్యవహరించారు. కొందరైతే హెలికాప్టర్‌ను పట్టుకుని వేలాడారు. దీంతో జగన్ సుమారు 15 నిమిషాలపాటు లోపలే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులు అతికష్టం మీద కార్యకర్తలను పక్కకు తోసేసి... జగన్‌ను బయటికి తీసుకొచ్చారు. జగన్ అక్కడి నుంచి పాపిరెడ్డిపల్లికి వెళ్లిన అరగంటకు...హెలికాప్టర్ బెంగళూరుకు వెళ్లిపోయింది. ‘విండ్‌షీల్డ్ దెబ్బతినడంతో వీవీఐపీని తీసుకెళ్లలేమంటూ పైలట్ వెళ్లిపోయారు’ అని వైసీపీ నేతలు పేర్కొన్నారు. అయితే... విండ్‌షీల్డ్ దెబ్బతింటే పైలట్ ఎందుకు హెలికాప్టర్‌లో ప్రయాణిస్తారని టీడీపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ‘వన్ వేకే హెలికాప్టర్‌ను మాట్లాడుకున్నారని కూడా అనుమానిస్తున్నారు. బాధితులకే ట్రైనింగ్: మ ృతుడు కురబ లింగమయ్య కుటుంబ సభ్యుల పరామర్శ కూడా చిత్ర విచిత్రంగానే జరిగింది. బాధిత కుటుంబాన్ని సముదాయించి... సంఘటన ఎలా జరిగిందో వారి నుంచి తెలుసుకోవాల్సిన జగన్, రివర్స్‌లో వారికే సంఘటన గురించి ఎలా చెప్పాలో ట్రైనింగ్ ఇచ్చారు. లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి బయటకు వచ్చాక మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల ముందు బాబాయ్ వివేకాను గొడ్డలితో నరికి చంపిన తీరును కళ్లారా చూసినట్లు ఎలా చెప్పారో... అదే విధంగా లింగమయ్య హత్య గురించి కూడా వివరించారు

## పీ4 పటిష్ట అమలుకు ప్రత్యేక సొసైటీ

ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనికి అనుగుణం గా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాయని చెప్పారు. సాయం చేయదలచుకొన్న వారి కి ఆన్‌లైన్ ద్వారా కూడా సాయమందించే ఏర్పాటు చేస్తామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్‌ఫామ్ ద్వారా లాగిన్ అవడంతో ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పా రు. ఆగస్టు నాటికి నమోదు ప్రక్రియ పూర్తిచేసి సాయం కార్యరూపం దాల్చేలా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు నిర్దేశించారు

## సింగపూర్ బయల్దేరిన పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లో జరిగిన ఓ అగ్నిప్రమాదంలో గాయపడడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, పవన్ కళ్యాణ్ కుమారుడ్ని చూసేందుకు సింగపూర్ బయలుదేరారు. ప్రస్తుతం మార్క్ శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుమారుడు ప్రమాదానికి గురైన సమయంలో పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లా పర్యటనలో ఉన్నారు. ఎంతో బాధలోనూ పర్యటన కొనసాగించిన పవన్... సాయంత్రం పర్యటన ముగిసిన తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లిన ఆయన... అక్కడ్నించి సింగపూర్ పయనమయ్యారు.

**అందరి ఆశీస్సులతో మార్క్ కోలుకుంటున్నాడు** అగ్ని ప్రమాదంలో గాయపడిన తన కుమారుడు మార్క్ శంకర్ అందరి ఆశీస్సులతో కోలుకుంటున్నాడని పవన్ కల్యాణ్ వెల్లడించారు. తన బిడ్డ క్షేమం కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ ఓ లేఖను విడుదల చేశారు.


## ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టనున్నారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి... వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఎలా పొందాలనే విషయమై ప్రజలకు వివరించనున్నారు. వారు ప్రజల మొబైల్ ఫోన్ లో 955230009 నెంబరును ‘మన మిత్ర’ పేరిట సేవ్ చేయనున్నారు. ‘మన మిత్ర’ కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకునేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250కి పైగా సేవలు అందిస్తోంది. జూన్ నాటికి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ తర్వాత ఆ సేవలను 1000కి పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## కరిగుట్టపై బాంబుల కథేమిటి?

## నక్సల్స్ ప్రకటనలో ఆంతర్యమేంటి!?

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 8 (పల్లె వెలుగు మావోయిస్టు పార్టీ వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ పేరుతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఓ ప్రెస్ నోట్ (పత్రికా ప్రకటన) తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ పార్టీ వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో సోషల్ మీడియాలో తిరుగుతున్న ఈ ప్రెస్ నోట్ లోని ‘బాంబుల’ అంశమే అందుకు ప్రధాన కారణం. భిన్నవాదనల మధ్య వివిధ వర్గాల్లో చర్చకు దారి తీసిన ఆ ప్రెస్ నోట్ లోని సారాంశంలోకి వెడితే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై తొలిపేరాలోనే మావోయిస్టు పార్టీ విరుచుకుపడింది. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కారించడం లేదని విమర్శించింది. సామ్రాజ్యవాదం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు, భూస్వాముల వంటి సహజ పదాలను ఉపయోగిస్తూనే భూములను అప్పగిస్తున్నారని, పోరాడుతున్నవారిపై పోలీసులతో అణచివేస్తున్నారని ఆరోపించింది. అదేవిధంగా బహుళజాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల అమలులో భాగంగానే బీజేపీ కగార్ పేరుతో మావోయిస్టు పార్టీపై, ప్రజలపై, ప్రజా సంఘాలపై దాడులు చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ కూడా తమపై దాడులు కొనసాగిస్తున్నదని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. కగార్ ఆపరేషన్ లో తమ పార్టీ నాయకత్వంతోపాటు ఆదివాసీలు కూడా చనిపోతున్నట్లు పార్టీ పేర్కొంది. ఈ ప్రకటన ఎరుపు, నలుపు రంగు అక్షరాలతో డీటీపీ చేసినట్లు కనిపిస్తున్నప్పటికీ, ప్రకటనపై శాంత పేరు ఉన్నప్పటికీ, ఎటువంటి సంతకం లేకపోవడమే భిన్న చర్చకు తావు కల్పిస్తోంది. తమ రక్షణ కోసం కర్రెగుట్టపై బాంబులు అమర్చిన విషయం వాస్తవమే అయితే ఆ అంశాన్ని పార్టీ ఎందుకు బహిర్గతం చేస్తుందనేది విప్లవ కార్యకలాపాల పరిశీలకుల్లో కలుగుతున్న సందేహం. ఒకవేళ మావోయిస్టు పార్టీ ఈ ప్రకటనను జారీ చేయకుంటే దీనివల్ల మరెవరికి ప్రయోజనం ఉందనేది మరో సందేహం.




# శ్రీరాముడు అంటే హిందువులకే కాదు, భారతీయ సంస్కృతి మొత్తానికి ఒక ఆదర్శం.

**మంత్రాలయం ఏప్రిల్ 08 పల్లె వెలుగు (ప్రతినిధి)** ధర్మాన్ని రక్షించిన రాజధిరాజు, సత్యమార్గంలో నడిచి ప్రజాస్వామ్య పాలనకు ఆద్యుడు. ఈయన పుట్టిన రోజు శ్రీరామనవమి హిందువులకే కాదు, దేశమంతటా అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ. శ్రీసీతారాముల వివాహం జరిగిన రోజునే శ్రీరామనవమిగా భావిస్తూ ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. 2024 జనవరి 22వ తేదీ, భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. అయోధ్యలో శ్రీరాముడి జన్మభూమిలో దివ్యమైన రామమందిరం ప్రారంభమైంది. ఈఆలయం కోసం హిందువులు 500 ఏళ్లుగా పోరాడారు. బాబ్రీమసీదు వివాదం, న్యాయ పోరాటం, సుప్రీంకోర్టు తీర్పు, ఇవన్నీ ఈ ఆలయ నిర్మాణానికి దారితీశాయి. ఇప్పుడు ఇది కేవలం ఆలయం కాదు భారతీయుల ఐక్యతకు, భక్తికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచింది.


**భారతదేశంలో ప్రసిద్ధ రామాలయాలు అయోధ్య రామాలయం – ఉత్తర్‌ప్రదేశ్** శ్రీరాముని జన్మస్థలం, బాలరాముడి విగ్రహం ప్రతిష‘. మహర్షి వాల్మీకి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్ ద్వారా సులభంగా చేరవచ్చు. 2024లో ప్రారంభమైన ఆలయం భక్తుల కల నెరవేరిన స్థలం. శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో ఈబాలరాముడి దేవాలయం ఉండటంతో తప్పకుండా సందర్శించాల్సిన ప్రాంతాల్లో ఇది ఉంది. భద్రాచలం సీతారామ ఆలయం – తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గోదావరి తీరంలో భక్తరామదాసు నిర్మించిన ఆలయం, దక్షిణ అయోధ్యగా పిలుస్తారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. ఈఆలయంలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కొలువై ఉన్నారు. స్థలపురాణం ప్రకారం, భద్రుడు అనే భక్తుడి తపస్సుకు మెచ్చి శ్రీరాముడు ఇక్కడ వెలిశాడని చెబుతారు. 17వ శతాబ్దంలో భక్త రామదాసు (కంచెర్ల గోపన్న) ఈభద్రాచలం ఆలయాన్ని నిర్మించారు. ఒంటిమిట్ట కోదండరామ ఆలయం – ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా. సీతారామ కల్యాణోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఇక్కడే నిర్వహణ. విజయనగర శిల్పకళకి నిదర్శనం.

కాలారామ మందిరం నాసిక్, మహారాష్ట్ర. రాముడు వనవాసంలో నివసించిన ప్రాంతంలో నిర్మితమైన ఆలయం. నాసిక్ నగరంలో పర్యాటకంగా ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రం. రామ తీర్థ దేవాలయం పంజాబ్ అమృత్‌సర్ సమీపంలో రామాయణ కాలానికి చెందినదిగా భావించ బడుతుంది. గురురామదాస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ద్వారా చేరుకోవచ్చు. రామనాథస్వామి ఆలయం రామేశ్వరం, తమిళనాడు శివుని జ్యోతిర్లింగం, శ్రీరాముడి ముద్రలతో కలిసి ఉన్న ఆలయం. శ్రీరాముడు లంక యాత్రకు ముందు శివునికి పూజ చేసిన స్థలం. రామాలయం – భువనేశ్వర్, ఒడిశా సీత, రామ, లక్ష్మణ విగ్రహాలతో ప్రాచీన నిర్మాణశైలి. బిజు పట్నాయక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో. శ్రీరామ ఆలయాలు



కేవలం పూజ స్థలాలు కాదు మన సంస్కృతి, భక్తి, చరిత్ర, భారతీయ విలువలు వీటిలో ప్రతిఫలిస్తాయి. ఈ ఆలయాలను సందర్శించడం వల్ల మనలోని షాక్ ధర్మ సంస్కారాలు బలపడతాయి. ముఖ్యంగా శ్రీరామనవమి రోజున ఈఆలయాల సందర్శనవల్ల జీవనమార్గాన్ని శుద్ధం చేసుకునే అవకాశం ఉంటుంది.

# భారతదేశం అపారమైన సంపద కలిగి దేశం



## -అందుకే దీనిని గతంలో బంగారు పక్షి అని పిలిచేవారు.

**మంత్రాలయం ఏప్రిల్ 08 పల్లె వెలుగు (ప్రతినిధి)** భారతదేశం ఏళ్ల తరబడి పరాయి పాలనలో ఉండటం వల్ల మనదేశ సంపద ఎక్కువ భాగం దోపిడీకి గురైందని చెబుతారు. అయినప్పటికీ భారతదేశం ఇప్పటికీ బలంమైన దేశంగానే ఉంది. దేశంలో చాలా ప్రాంతాల్లో నిధి నిక్షేపాలు దాగివున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. అవన్నీ నేటికి అంతుచిక్కని రహస్యంగానే ఉన్నాయని చెబుతున్నారు. అలాంటి నిధి ఉన్న ప్రాంతం బీహార్‌లో కూడా ఉంది. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న సోన్ భండార్ గుహలో వేల సంవత్సరాల నాటి స్వర? బండాగారం దాగి ఉందని చెబుతున్నారు. ఈనిధి మగధ చక్రవర్తి బింబిసారుడికి చెందినదని పురాణాలు చెబుతున్నాయి. దీనిని బ్రిటిష్ వారు కూడా గుర్తించలేక పోయారట. పూర్తి వివరాల్లోకి వెళితే రాజ్‌గిర్ చరిత్ర చాలా పురాతనమైనది. సోన్ భండార్ గుహలో ఉన్న నిధి మగధ చక్రవర్తి బింబిసారుడికి చెందినదని, అతడు తన భార్య సలహా మేరకు బంగారాన్ని అక్కడ గుహలో దాచిపెట్టాడని చరిత్రకారులు చెబుతున్నారు. బింబిసారుడికి బంగారం, ఆభరణాలంటే చాలా ఇష్టం. అతని కుమారుడు అజాతశత్రువు అతన్ని బంధించినప్పుడు, అతని భార్య ఈగుహలో నిధినంతా దాచిపెట్టరట. అది నేటికీ రహస్యంగానే ఉందని చెబుతారు. ఈగుహ రహస్యం బింబిసారుడికి మాత్రమే తెలుసు. ఆగుహలోపల ఒక చిన్నగది ఉందని, అందులో సైనికులు నివసించేవారని చెబుతారు. ఆగది వెనుక భాగంలో బింబిసారుడు దాచిన నిధి గది ఉంటుందట.. అది నేటికీ ఒక భారీరాయితో మూసివేయబడి ఉంటుందట. ఆరాయిపై శంఖలిపిలో ఏదో రాసి ఉంది. దానిని చదవ గలిగినవాడు మాత్రమే ఆ నిధిని చేరుకోగలడని నమ్ముతారు. కానీ ఇప్పటి వరకు ఎవరూ ఇందులో విజయం సాధించలేదు. బ్రిటిష్ వారు ఫిరంగులతో గుహను అప్పట్లో పేల్చివేయడానికి ప్రయత్నించారు. కానీ గుహలోనికి వెళ్లలేకపోయారు. నేటికీ గుహపై ఫిరంగి గుర్తులు ఉన్నాయని అక్కడికి వెళ్లినవారు చెబుతున్నారు.

సోన్ భండార్ కు సంబంధించి మహాభారత కాలం నాటి కథలు కూడా ఉన్నాయి. వాయుపురాణంలో కూడా జరాసంధుడు ఇక్కడ నిధిని దాచిపెట్టాడని పేర్కొన్నారు. జరాసంధుని వధ అనంతరం అతని సంపదనంతా అక్కడి గుహలోనే దాచిపెట్టారని చెబుతారు. నేటి వరకు ఎవరూ ఈనిధిని చేరుకోలేక పోయారు. ఈగుహకు సంబంధిచి అనేక కథలు ప్రచారంలో ఉండటంతో రాజ్‌గిరికి వచ్చే ప్రజలు, పర్యాటకులు ఖచ్చితంగా ఈమర్మమైన గుహను సందర్శిస్తారు.

# 4 వార్డ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్







**నంద్యాల (ప్రతినిధి ఏప్రిల్ 08 పల్లె వెలుగు)** నంద్యాల టౌన్ 4 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మజీద్ ఆధ్వర్యంలో 4 వార్డ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఉషో?గ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు . నంద్యాల 4 వార్డు లో ప్రజల దాహార్తిని తీర్చేల చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జ్ షేక్ మజీద్ ను అభినందించారు .అలాగే రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో నంద్యాలలోని ప్రధాన కూడళ్ళలో చలువ పందిర్లు మరియు వివిధ ప్రధాన సెంటర్ల నందు చలి వేంద్రాలు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే వివిధ స్వఛరేద సంస్థల సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు .. ఈ కార్యక్రమంలో డియాల రంగ ప్రసాద్ , భాషా ఖాన్ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , చిన్న యూసుఫ్ , చిన్న సలాం , సునీల్ , హల్దీరామ్ , ఆనంద్ కుమార్ , వాహిద , ఖాజ , సోహెల్ , షఫీ ఉల్లా , ఖాదర్ బాషా , అలబ ఖాఫ్ , మాధవరావు , గంగాధర్ , బోరింగ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# 2029 సంవత్సరానికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం..








## పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీ.జీ భరత్ 61 లక్షల రూపాయల 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించిన మంత్రి..

**కర్నూలు, పల్లె వెలుగు**....కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగంల లో క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి .భరత్ కార్డియాలజీ విభాగంలో 61 లక్షల రూపాయల ఖరీదు చేసే గుండె కు చెందిన సమస్యలను పసిగట్టే క్రొత్త 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభించారు. కార్డియాక్ క్యాత్ లాబ్ ను సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఈ 2డి ఎకో డాప్లర్ మిషన్ వలన ఒక నెల వయసు ఉన్న శిశు వుకు ఉన్న గుండె సంబంధిత సమస్యలను కనుగొనే అవకాశం ఉంటుందని, దీనివలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమైన చాలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మన రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సరికొత్త వైద్య పరికరాలను ఈ ఆసుపత్రికి సమకూర్చుకుంటూ 2029 సంవత్సరం నాటికి కర్నూలు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయి కార్పొరేట్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు ముఖ్య ఆస్పత్రి గా ఉన్న కర్నూలు సర్వజన ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేయటనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు ప్రత్యేకంగా ఒక విజన్ పెట్టుకుని కృషి చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈనెల 19వ తారీఖున ఆరోగ్యశాఖ మంత్రి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలియజేశారు. ఈ సందరరేగా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఉన్న మిషన్ 15 సంవత్సరాల వయసు గల వారికి ఉపయోగపడేదని, ఈ మిషన్ నెలలోపు పిల్లల ను కూడా పరీక్షించడానికి ఉపయోగపడుతుందని , మంత్రిగారి సహకారంతో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఈ మిషన్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని గుండెలో వాల్వులు మార్చే దానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు.కార్డియాలజీ విభాగపు హెడ్, ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మిషన్ మెడికల్ కాలేజ్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా 61 లక్ష రూపాయల వెచ్చించి కొనడం జరిగిందని,దీని వలన చిన్నపిల్లల గుండె సంబంధిత అన్ని పరీక్షలు మనము ఇక్కడే చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ సమావేశానికి ఆస్పత్రి సూపర్ మెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కార్డియాలజీ విభాగ హెడ్,ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ లలిత కుమారి మరియు సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి బోనాలు సందర్భంగా బియ్యం వితరణ

**జమ్మలమడుగుపల్లె వెలుగ ప్రతినిధి ఏప్రిల్ 8**

జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి బోనాలను పురస్కరించుకుని బీజేపీ మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి అన్నదానానికి బియ్యం ప్యాకెట్లు అందచేశారు.ఈ సందరరేగా అరుణ కుమారి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం పవిత్రమైన ఒక గొప్ప సంస్కృతని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలని ప్రజలు పాల్గొన్నారు.



# అన్నపూర్ణేశ్వరి ప్రతిమ కాశీ నుండి, భారతదేశం నుండి ఎప్పుడు దొంగిలించబడింది?



**మంత్రాలయం ఏప్రిల్ 08 పల్లె వెలుగు (ప్రతినిధి)** అన్నఎందుకు ఈ విషయం ఎవ్వరికీ పెద్దగా తెలియదు? అన్నపూర? ఈ అమ్మవారి విగ్రహం ఎప్పుడు ఎవరు దొంగిలించారో తెలియదు కానీ కెనడాకి చేరింది. అక్కడ పురాతన విగ్రహాలు, వస్తువులుండే చోట స్థిరపడింది. (మ్యూజియం అవ్వచ్చు) కొన్ని సంవత్సరాల క్రితం దేశం నుంచి దొంగతనానికి గురై దేవతా మూర్తుల విగ్రహాలను భారత ప్రభుత్వం మళ్లీ స్వదేశానికి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా వారణాసి నుంచి దొంగతనానికి గురైన అన్నపూర? దేవి పురాతన విగ్రహాన్ని కెనడా నుంచి తీసుకొచ్చారు. స్వదేశానికి చేరుకున్న అన్నపూర? విగ్రహానికి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవంబర్ 15న వారణాసిలోని ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో పున:ప్రతిష్ఠించ నున్నారు. లేచిన దగ్గర్నుంచి పడుకునే వరకు కరోనా తప్ప ఈ విషయం గురించి ప్రస్తావన తెచ్చి ఉండరు. బహుశా వెలుగులోకి రాలేదేమో అనుకుంటున్నారు వీక్షకులు.

# విష్ణుమూర్తినాభి కమలం నుండి బ్రహ్మదేవుడు జన్మించాడు.

## -బ్రహ్మ సృష్టిని ప్రకృతి ప్రాణుల్ని సృష్టించాడు.



**మంత్రాలయం ఏప్రిల్ 08 పల్లె వెలుగు (ప్రతినిధి)** సృష్టి అయితే ఉంది కానీ లయ లేదు అంటే చావు లేదు. మరణ కార్యాన్ని నిర్వహించ డానికి ఎవరూ జన్మించలేదు. ఈకార్యాన్ని స్వీకరించడానికి దేవతలలో ఎవరు ముందుకు రాలేదు. అందువలనే పుట్టుకే కానీ మరణం లేదు. బ్రహ్మ ఎడతెరపిలేకుండా ప్రాణుల్ని పుట్టిస్తునే ఉన్నాడు. అసురులు ఎక్కువై పోయారు. వారి దురాగతాలు భూమాత భరించలేకపోతోంది.రాక్షసులు హింసను భరించలేక భూదేవి ఒకసారి బ్రహ్మ దగ్గరకు వచ్చి ఓవిధాతా కొంత కాలము ఈసృష్టి ప్రక్రియను ఆపుచేయి. అని అర్థించింది. భుదేవి చేసిన విన్నపము సమంజసం అని బ్రహ్మకి అనిపించింది. కానీ తనుపుట్టించేవాడే కానీ సంహారము చేయలేడు. తన అసమర్దతకు తనకే అసహనం కోపం వచ్చాయి. ఆకోపం దావానలంగా వ్యాపించింది. ఆమంటల్లో ప్రాణులన్ని మూకుమ్మడిగా దహించుకొని పోతున్నాయి. ఇదంతా చ్ఞుస్తున్న ఈశ్వరుడు బ్రహ్మ దగ్గరకు వెళ్లి ఇలా దహించడం ధర్మం కాదు శాంతించమని వేడుకున్నాడు. అలా ఆ అగ్ని నుండి ఒకఎర్రని చీరలో రక్తవర?ంలో ఒకదేవత ఆవిరవించింది. ఆమె దక్షిణ దిశగా పోతువుంది. అప్పుడు బ్రహ్మ ఆగు ఓదేవతా ఇకనుండి నీవు మృత్యు దేవతవు. నీవు జీవుల్ని సంహరము చేయాలి. అలాచేసి భుదేవి భారం తగ్గించాలి అన్నాడు. ఆమాటకు మృత్యుదేవత ఏడుపు లంఖించుకుంది.తన వల్ల ఈపని కాదు అని బోరున బోరున విలపించింది. ఓమహానుబావా నీవు నన్ను సృష్టించి ఈపాపకార్యానికి వినియ్గొగిస్తావా బంధుమిత్రుల మరణంతో వారి శోకంతో రోదనలతో చేసే ఆక్రంధనలు నేను వినలేను. ఈఅధర్మం నేను చేయలేను మీరు అనుమతి ఇస్తే నేను హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసుకుంటాను అంది.దానికి బ్రహ్మ నిన్ను సృష్టి సంహార కార్యమునకు సృష్టించాను. కావున నీవు నీకు ఇచ్చిన కర్తవ్యంనిర్వహించమన్నాడు.అలా మృత్యుదేవత మౌనంగా ఉండిపోయింది. ఇక చేసేది లేక ధేనుకాశ్రమం వెళ్లి కౌశికి నదీతీరంలో ఘోరమైన తపస్సు ఆచరించింది. ఆతపస్సుకి మెచ్చి బ్రహ్మవరం కోరుకోమన్నాడు. ప్రాణుల్ని నేను గొంతునులిమి చంపలేను అంది. అందుకు బ్రహ్మ నీవు కార్చిన కన్నీరు దోసిట తీసివుంచాను ఈకన్నీటి చుక్క ప్రాణులకి ఆశ, ఈర్ష్య, అస్షుయ, ద్వేషం, అహంకారం, మదం, మత్సరాలను. సృష్టిస్తుంది!వాటి వలన వారికి మరణం సంభవిస్తుంది. కానీ నీవు చేశావని నీమీద అభాండం మోపరు. ఏదో ఒకకారణం (రోగం , ఏదో ఒక ప్రమాదం, విషం, ప్రమాదం,) వలనే వారికి మృత్యువు వస్తుందే కానీ నీవు తీసుకుపోయావని అనరు అని బ్రహ్మ మృత్యుదేవతకు వరమిచ్చాడు.ఆనాటి నుండి ఒక విధి విధానం ద్వారా మరణం నీడలా వెంటాడుత్షు సృష్టి సమతుల్యతకు మరియూ విధాతకు సహకరిస్షు తనకర్తవ్యాన్ని నిర్వహిస్షునే వుంది.

# గర్భ సమయంలో మహిళలు జాగ్రత్త ఉండాలి




**కొత్తపల్లి- పల్లె వెలుగు:** మహిళలందరూ గర్భసమయంలో జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి చిరంజీవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మలు అన్నారు. మంగళవారం మండలంలోని శివపురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వేడుకలు అంగన్వాడి కేంద్రం నందు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఉన్న మహిళలచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా అంగన్వాడి కేంద్రంలో గరవేతులు, బాలింతలు, తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మహిళలు గరవేతి సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 8 వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిరోజు నిర్వహిస్తామన్నారు. అలాగే లబ్ధిదారుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జాగ్రత్తలు వివరించడం జరుగుతుందన్నారు. తల్లి గరరే ధరించినప్పటి నుంచి రెండు సంవత్సరాలు పూర్తయ్య కాలాన్ని వెయ్యి రోజులుగా పరిగణించి వారు తీసుకోవాల్సిన సంరక్షణ, సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత పాటించుకునే విధంగా చూసుకోవాలి అన్నారు. గరరే దాల్చిన ప్రతి మహిళ అంగన్వాడి కేంద్రాలలో లభించే పౌష్టికాహారాన్ని నెలల వారీగా తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ క్షేమకరంగా ఉంటారన్నారు. ప్రతినెల ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాఘవేంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ మద్దిలేటి, హెల్త్ అసిస్టెంట్ నాగమ్మ, ఆశా వర్కర్లు జయమ్మ, శంకరమ్మ, లక్ష్మీదేవి, గరవేతులు, బాలింతలు,పిల్లల తండ్రులు, గ్రామస్తులు, మహిళా పోలీసు, అంగన్వాడి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ.



**కర్నూలు పల్లె వెలుగు**.....కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందరరేగా మంగళవారం ఇంచార్జ్ మంత్రి కి ఎస్పీ పూల మొక్కను అందజేశారు.

# జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావాలి





## రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కి బడ్జెట్ కేటాయించని విధంగా హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ ప్రాజెక్ట్ కు రూ. 3,240 కోట్ల బడ్జెట్ కేటాయింపు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**కర్నూలు పల్లె వెలుగు..**జూన్ 10 వ తేది నాటికి హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీ లను అధికారులను ఆదేశించారు..మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కి .మీ నుండి 114 కి. మీ వరకు హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు.. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభించారన్నారు.. 2014 - 19 లో నారా చంద్రబాబు నాయుడు 5 వేల కోట్ల రూపాయల నిధుల ను హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు.. 2019 సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో వారు కనీసం 500 కోట్ల రూపాయలు ఖర్చు కూడా పెట్టలేదన్నారు... అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చడం జరిగిందన్నారు ... మొన్న బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ఏ ప్రాజెక్ట్ కి కేటాయించని విధంగా 3 వేల 240 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు...గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్ లో నిధులను కేటాయించడం జరిగిందన్నారు... హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు... అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను 9 ప్యాకేజీ లుగా విభజించడం జరిగిందన్నారు... 0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల వరకు 5 ప్యాకేజ్లు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు 2 ప్యాకేజ్ లు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉందన్నారు... ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు 10 రోజులకు ఒకసారి సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు... అదే విధంగా తాము కూడా ప్రతి వారం అధికారులతో నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు.. 2025 సంవత్సరం జూన్ 10వ తేది నాటికి హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ పనులు పూర్తి చేయాలని ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, అందువల్ల అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించి పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.... ప్యాకేజీ ల వారీగా ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు.. త్వరితగతిన ఎర్త్ వర్క్ పూర్తిచేసి లైనింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి ఇంజనీర్లను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు.. తగినన్ని యంత్రాలను ఏర్పాటుచేసి పనులు వేగంగా అయ్యేలా చూడాలన్నారు..తగిన బడ్జెట్ కేటాయించాం..ముఖ్యమంత్రి త్వరగా పూర్తి చేయాలని తాపత్రయ పడుతున్నారు.. పనులు చేయడంలో జాప్యం చేస్తే ఎలా.. నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి అధికారులను హెచ్చరించారు.. .. ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు తన ద ృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులకు సూచించారు..మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు..జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు..కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, , వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర,విష?వర్ధన్ రెడి తదితరులు పాల్గొన్నారు..

# ఆస్తి పన్నుపై 5% రాయితీ సద్వినియోగం చేసుకోండి

**పన్నుదారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు విజ్ఞప్తి**

**నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం పరిశీలన**



**కర్నూలు పల్లె వెలుగు**...భవన, ఖాళీ స్థలాల యజమానులు సత్వరమే ఆస్తి పన్నులు చెల్లించి 5% పన్ను రాయితీ పొందగలరని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. పన్ను చెల్లింపుదార్లతో మాట్లాడి, సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 4 రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 267 జారీ చేసిందని, దాని ప్రకారం 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 30 లోపు నగరంలోని భవనాలు, ఖాళీ స్థలం పన్నులను చెల్లించిన వారికి 5% రాయితీ వర్తిస్తుందని వెల్లడించారు. అన్‌లైన్‌లో సోమవారం డిమాండు జనరేట్ చేయగా, రెండు రోజుల్లోనే పన్నుదారులు రూ.2.5 కోట్లు పన్నులు చెల్లించడం హర్షణీయం అన్నారు. త్వరలో నగరంలో మరో మూడు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్లో సైతం పన్నులను చెల్లించవచ్చని, ఆస్తి పన్నుతో పాటు ప్రజలు తాగునీటి కొళాయి చార్జీలను సైతం చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారికి తాగునీటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు. సకల సౌకర్యాలు కల్పిస్తున్న నగరపాలక సంస్థకు ప్రజలు స్వఛ్ఛందంగా సహకరించాలని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, తదితరులు పాల్గొన్నారు.



# 78 ఏళ్ల వృద్ధుడికి హెర్నియాలోకి వెళ్లి పగిలిన ఎపెండిక్స్!

**అత్యంత అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య**

**కర్నూలు కిమ్స్‌లో వెంటనే గుర్తించి అత్యవసర శస్త్రచికిత్స**

**గుండె శస్త్రచికిత్స జరిగిన వృద్ధుడికి నయం చేసిన డాక్టర్ జానకిరామ్**



**కర్నూలు పల్లె వెలుగు** ...సాధారణంగా ఎపెండిక్స్ అనేది బొడ్డుకు సమాంతరంగా కుడివైపు ఉంటుంది. కానీ, కర్నూలుకు చెందిన 78 ఏళ్ల వ ృద్ధుడికి అది దాదాపు గజ్జల వరకు వచ్చింది. ఆ ప్రాంతంలో ఏర్పడిన ఒక హెర్నియాలోకి అది వెళ్లి, పగిలిపోయింది. ఇది చాలా అరుదుగా సంభవించే ఆరోగ్య సమస్య. దీన్ని వైద్య పరిభాషలో ఎమియాండ్స్ హెర్నియా అంటారు. దానికితోడు.. ఆయనకు నాలుగేళ్ల క్రితం గుండెలో వాల్వు కూడా మార్చారు. దానివల్ల ఆయన రక్తం పల్చబరిచే మందులు వాడుతున్నారు. అలాంటి రోగికి శస్త్రచికిత్స చేయాలంటే చాలా సవాలుతో కూడుకున్నది. అయినా.. కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్.జె. జానకిరామ్ శస్త్రచికిత్స చేసి, ఆయనకు నయం చేశారు. అందుకు సంబంధించిన వివరాలు డాక్టర్ జానకిరామ్ తెలిపారు. “కర్నూలుకు చెందిన 78 ఏళ్ల వ ృద్ధుడికి అత్యంత అరుదైన ఎమియాండ్స్ హెర్నియా వచ్చింది. మామూలుగా అపెండిసైటిస్ వస్తే విపరీతమైన నొప్పి ఉంటుంది. కానీ అది బొడ్డు పక్కన ఉంటుంది. ఈయనకు నొప్పి గజ్జల ప్రాంతంలో రావడంతో.. దాన్ని తొలుత పట్టించుకోలేదు. కానీ నొప్పి ఎక్కువ కావడంతో కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ ఆయనకు సీటీస్కాన్ చేసి చూడగా.. అప్పటికే ఎపెండిక్స్ పగిలిపోయి ఉండడం, అది కూడా హెర్నియాలో ఉండడంతో చాలా అరుదైన కేసుగా గుర్తించాం. ఇది 0.1% కేసుల్లో మాత్రమే కనిపిస్తుంది. అంతేకాకుండా, ఆయన గుండె శస్త్రచికిత్స చేయించుకున్న రోగి కావడం మరో పెద్ద సమస్య. అలాంటివారికి ఆపరేషన్ చేయాలంటే ముందుగా గుండె వైద్యనిపుణుల అభిప్రాయం తీసుకోవాలి, రక్తం పల్చబరిచే మందులు ఆపాలి. అంత సమయం వేచి ఉంటే అప్పటికే ఎపెండిక్స్ పగిలిపోయింది కాబట్టి ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంది. దాంతో వెంటనే గుండె వైద్యనిపుణుడిని సంప్రదించి, ఒక్కరోజు మాత్రం ఆ మందులు ఆపి తక్షణం శస్త్రచికిత్స చేయాలని నిర?యించాం. దాంతో ముందుగా లాపరోస్కాపిక్ పద్ధతిలో ఎపెండిక్స్ తొలగించాం. లోపల చూసినప్పుడు ఎపెండిక్స్ బాగా వాచిపోయి, దాన్నుంచి విపరీతంగా చీము కారింది. అదంతా లోపల ఉండిపోయింది. దాన్నంతటినీ తొలగించి, శుభ్రం చేశాం. ఆ తర్వాత ఓపెన్ పద్ధతిలో హెర్నియాకు కూడా శస్త్రచికిత్స చేశాం. మామూలుగా అయితే అక్కడ మెష్ పెడతాం. కానీ, ఇనాక్షన్ ఉన్నందున మెష్ పెట్టకుండా కుట్లు వేశాం. శస్త్రచికిత్స చేసిన మర్నాటి నుంచే ఆయన మందులన్నీ యథాతథంగా వాడడం మొదలుపెట్టారు. అన్నీ బాగుండడంతో నాలుగు రోజుల తర్వాత ఆయనను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశాం. ఇలాంటి కేసులు చాలా అరుదుగా ఉంటాయి. సాధారణంగా ఎప్పుడో పుస్తకాల్లో మాత్రమే చూస్తాం. అలాంటి కేసు రావడం, దానికితోడు గుండె శస్త్రచికిత్స కూడా జరిగిన 78 ఏళ్ల వ ృద్ధుడు కావడంతో శస్త్రచికిత్స ఓ సవాలుగా నిలిచింది. అయినా దాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగాం” అని డాక్టర్ ఎస్.జె. జానకిరామ్ వివరించారు.

# పురమిత్ర' యాప్ ద్వారా నగరపాలక సేవలు పొందండి

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**



**కర్నూలు పల్లె వెలుగు...** రాష్ట్ర ప్రభుత్వం నగరాల్లో, పట్టణాల్లో స్థానిక సంస్థల సేవలను పౌరులకు సులువుగా అందించేందుకు వీలుగా రూపొందించిన ‘పురమిత్ర’ యాప్‌ను నగర ప్రజలు డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సంస్థ సేవలను సులువుగా పొందాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల్లో పరికరాలు, రహదారుల మరమ్మత్తులపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను సైతం చెల్లించవచ్చని, ప్లేస్టోర్ లేదా యాప్‌స్టోర్ నుండి పురమిత్ర యాప్‌ను ప్రజలు డౌన్లోడ్ చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.

# ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం



## ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయండి

**కొత్తపల్లి - పల్లె వెలుగు** మండలం లోని వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు, వెలుగు సిబ్బందికి ప్రక ృతి వ్యవసాయ సమన్వయ సమావేశం వెలుగు కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. మంగళవారం మండలం వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో ఎక్కువగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులు వినియోగిస్తున్నారని తద్వార ఆహార ధాన్యాలు, కూరగాయలు మరియు భూమి కలుషితం అవ్వడం వలన మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం ప్రక ృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చడానికి ఎంతో క ృషి చేస్తుందని అన్నారు. డిఆర్సి హేమలత మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయంలో పండించిన పంటలను ఆహారం -పదార్థాలుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటాము అన్నారు పిఎండిఎస్ నవధాన్యలు వేసుకోవడం వల్ల భూమి సారవంతమవుతుంది అలాగే నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యము పెరుగుతుంది.తద్వారా తక్కువ వర్షపాతం లోకూడా మనం అధిక దిగుబడులు సాధించవచ్చు సెర్ప్ ఏసి పుల్లయ్య మాట్లాడుతూ భూమి లేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని తెలిపారు. పిడిఎంఎస్ కొరకు కావలసిన ఆర్థిక సహాయం సంఘాలద్వారా తక్కువ వడ్డీ కి తీసుకొని వాయిదాల పద్దతిలో అప్పు తీర్చాలని వివరించారు కే ఏ పి కార్యాచరణ ప్రణాళికలు మహిళా సంఘాలకు, రైతులకు అవగాహణ కల్పించాలని ఎం టి మహబూబ్ బాష వివరించారు. పిఎండిఎస్ వేసుకోవడంవల్లి భూమిలో పలురకాల సూక్ష్మ జీవులు వ ృద్ధి చెంది పంటలకు కావలసిన పోషకాలు అందిస్తామని మోడల్ మేకర్ సయ్యద్ బాష వివరించారు వ్యవసాయ శాఖ,ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు వెలుగు విఓఏలు సమిష్టిగా



రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్ 2025 ప్రణాళికను సిద్ధం చెయ్యలని ఎక్కువ మంది రైతులు అధిక విస్తీర?ంలో ప్రక ృతి వ్యవసాయం చేసేవిధంగా అవగాహణ కల్పించి అంతర పంటలు వెయ్యడం వలన కలిగే ఉపయోగాలు ఏటీఎం పద్ధతిలు కూరగాయలు సాగుచేసే విధానం పిడిఎమ్ఎస్ పద్దతిలో 365రోజులు భూమిని కప్పి ఉంచేవిధానం, నవధాన్యాల సాగు విధానం ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ ఏవో, పుల్లయ్య ఏసి, డి ఆర్ సి ఏవో హేమలత , సెరికల్చర్ లింగమూర్తి, ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది మహబూబ్ బాష, సయ్యద్ బాష, రాజు నాయక్, చిన్న స్వామి, ఐ సి ఆర్ ఫ్, ఎ వో మరియు రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను కొనసాగించాలి

## పిడి పోస్టులను ఇతర సబ్జెక్టులకు మార్పు చేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 8** ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, విద్యార్థులు మానసికంగా శారీరకంగా ద ృఢంగా ఉండే టట్లు ప్రవేశపెట్టిన వ్యాయామ విద్యను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యాయామ విద్య ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను ఇతర సబ్జెక్టులకు మార్పు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వ్యాయామ విద్యకు విద్యార్థులను దూరం చేసి నట్టేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇంటర్ స్థాయిలో విద్యార్థులు చాలా చురుకుగా స్పోర్ట్స్ లో పాల్గొంటూ స్టేట్, నేషనల్, స్థాయిలో ఆడుతూ వారి గోల్ కనపరుస్తూ సర్టిఫికెట్లు సంపాదించుకొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు తెచ్చుకునేవారని రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో భర్తీ చేయాల్సిన ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 199 పిడి పోస్టులు ఇతర సబ్జెక్టులకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అనేది స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం చేసిన ప్రభుత్వంగా మిగిలిపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ నిర?యం వల్ల విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసే అవకాశం లేకుండా పోతుందని ఈ నిర?యం వల్ల విద్యార్థులు కూడా క్రీడల్లో పాల్గొనేందుకు వెనుకడుగు వేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పుడున్న టెక్నాలజీలో వ్యాయామ విద్యను ప్రోత్సహించకుంటే విద్యార్థులకు శారీరక ఫిట్నెస్ లేకపోవడం వల్ల చిన్న చిన్న పనులు కూడా చేసుకోలేని పరిస్థితుల్లో తయారవుతూ రకరకాల జబ్బులతో వయసుతో సంబంధం



లేకుండా హార్ట్ స్ట్రోక్ రావడం జరుగుతుందని వారన్నారు విద్యార్థులు మానసికంగా శారీరక ఫిట్నెస్ కలిగి ఆరోగ్యకరంగా ఉండాలంటే కచ్చితంగా వ్యాయామ విద్యను ప్రోత్సహించాలని తక్షణమే ఈ నిర?యాన్ని కూటమి రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం....

# జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 8** ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్ గారికి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ సమావేశంలో శానిటేషన్,డాక్టర్ల సిబ్బంది కొరతా,మంచి నీటి సౌకర్యం,రోగులకు ఆహారంలో నాణ్యత,ఆసుపత్రి నందు సెక్యూరిటీ తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆసుపత్రిలోని రోగులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఉపేక్షించేది లేదన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులతో డబ్బు వసూలు చేస్తున్నారని ప్రజల ద్వారా నాకు పిర్యాదులు అందాయని కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు ప్రేమగా మెలగాలని తెలియజేయడం జరిగింది.ఆసుపత్రికి వచ్చే రోగులతో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన,రోగులను డబ్బు డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది.రోగులకు మంచి ఆహారం అందించాలని ఆహారం నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆసుపత్రి సూపరిడెంట్ గారికి మరియు ఆహారం అందించే కాంట్రాక్టర్ కు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ మెంబర్లుగా కొత్తగా ఎన్నికైన బద్వేలు శ్రీనివాసుల రెడ్డి గారు,డాక్టర్ పద్మజా గారు,డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి గారికి ఎమ్మెల్యే గారు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి గారు,అధికారులు,జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది.



# ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (పిఎస్ఎఫ్ఐ ) ఉమ్మడి కడప నూతన జిల్లా కమిటీ ఎన్నిక

### జిల్లా అప్రధాన కార్యదర్శిగా కొడవటికంటి నాగరాజు జిల్లా అధ్యక్షుడుగా సన్నీ




కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 8 కడపలోగవర్నమెంట్ %×ు×% కాలేజ్ నందు కామ్రేడ్ కె.నాగరాజు గారి అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా %ూాఖీ×% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అబ్దుల్ ఆలం,గారు హాజరు కావడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థుల సమస్యలపై రాజిలేని పోరాటం చేస్తామని, కరువు జిల్లాలో అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన సమయానికి ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు అందించాలని, జిల్లాలోని కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులు అరికట్టాలని,అలాగే , కార్పొరేట్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటు వెలకు వెలుఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మభ్య పెడుతూ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా వారు హెచ్చరించారుప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల అమ్మకాన్ని పూర్తిగా నిషేధించాలని పి ఎస్ ఎఫ్ ఐ(%జూతీశీస్త్రతీవంంఱజవ ూ్బవవఅం ఖీవసవతీ్‌ఱశీఅ శీట ×అఎఱు%) గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మనోహర్,సహయ కార్యదర్శిలుగా నాగప్రవీణ్ కోశాధికారిగా మహమ్మద్ రసూల్, కమిటీ సభ్యులుగా తరుణ్ గంగాధర్ చరణ్ మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ రిలే నిరాహార దీక్ష



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 8 ఇంటి స్థలాల సాధనకై సిపిఐ రిలే దీక్షలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసిన మేరకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు రెండు ఎకరాలు సాగు భూమి అర్హులైన పేదలకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రిలే దీక్షలను చేపట్టారు. ఈ సందరరేగా దీక్షలను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆర్భాటపు హామీలు అమలుకై రెవిన్యూ కమిటీలను ఎందుకు వేయలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు హామీలను గుప్పించడం, ఆచరణలో అమలు చేయకపోవడం పరిపాటిగా మారుతోందని ఆయన దుయ్యబట్టారు. భూ సర్వేలను నిర్వహించకుండా లబ్ధిదారులకు మంచి ప్రభుత్వం అంటూ మాటలేంటన్నారు . గతంలో జగనన్న కాలనీలో నిర్మాణాలు చేయకుండా లబ్ధిదారులకు తాళాలు కుండా ఇవ్వకుండా ఉన్న గృహాలన్నీ%శీ%టిని వెనక్కి తీసుకుని రెండు సెంట్లుగా మార్చి ఇస్తామని ఎప్పటికప్పుడు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో లేదన్నారు. చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గడచిన పది మాసాలలో వనబోరిన ప్రయోజనం ఆవగింజంతైనా లేదన్నారు. ఒకవైపు ఆర్థికంగా చితికిపోయామంటూనే మరో వైపు రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు వరదల్లా వస్తున్నాయని, కేంద్రం సహాయం చేస్తుంన్నదని ప్రకటనలు చేస్తున్నారు పొంతన లేని తీరుతో కూటమి ప్రభుత్వంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చును నూతన కూటమి ప్రభుత్వం నిధుల కేటాయింపు జరగకుండా ఎలా లబ్ధిచేకూరుస్తారని ఆయన ప్రశ్నించారు. 350 గజాల ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాలన్నిటిని రెగ్యులరైజ్ చేసి అక్రమ దారులకు అందిస్తామని తీర్మానాలు చేసి ఇంతవరకు చర్యలు లేవన్నారు. తాసిల్దార్లు గ్రామ సభలంటూ తిరుగుతూ ఎక్కడా ఏఒక్క సమస్య పరిష్కారానికి చూపినటువంటి దాఖలాలు లేవన్నారు. ఈ దశలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత ఆరేడు మాసాలుగా దశలవారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తొ నేడు దీక్షలను చేపడుతున్నదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని లేని పక్షంలో అర్హులైన పేదలందరినీ రైతు కూలీలను కలుపుకొని దిగ్బంధాలకు పిలిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో సిపిఐ ఏరియా సమితి సభ్యులు వై హరి, చంద్రశేఖర్, మద్దిలేటి,యోసోబు, ప్రమీల, సుజాత,చెన్నమ్మ ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్ ఉపాధ్యక్షులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**అభినందనలతో**... పి సుబ్బరాయుడు సిపిఐ ఏరియా కార్యదర్శి ప్రొద్దుటూరు.

# నంద్యాల జిల్లాలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన సదస్సు

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08 . పల్లె వెలుగు :ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్నాయి. సాంకేతికత అభివ ృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, బలహీనమైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నాయి.ఈనేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవాలని జిల్లా పోలీసు అధికారులు వారి సిబ్బందితో విశ్త ృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. నంద్యాల జిల్లాను సైబర్ సేఫ్ జిల్లాగా చెయ్యలనే ముఖ్య ఉద్దేశంతో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివిద పద్ధతుల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.రద్దీ ప్రంతాలు, పాఠశాలలు/కళాశాలల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికిస్తాం. పోలీసు సిబ్బందిని ఆయా పరిధుల్లోని విద్యా సంస్థలకు పంపి విద్యార్థులను సైబర్ వలంటీర్లుగా నమోదు చేయించి తద్వారా ఆయా కుటుంబాలలో సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నాం.కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులను భాగస్వామ్యులను చేసుకుంటున్నాం.ముందుగా వీరందరికీ సైబర్ నేరాలపై అవగాహన చేసి తద్వారా ప్రజలకు చైతన్యం కలిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

# తరగతులు నిర్వహించని కార్పొరేట్ మరియు ప్రైవేటు జూనియర్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలి




ప్రొద్దుటూరు పల్లె వెలుగు : ప్రతినిధి ఏప్రిల్ 8 కడప నగరంలోని అఖిల భారత విద్యార్థి సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటర్మీడియట్ విద్యలో మార్పులు తీసుకుని రావడం హర్షించదగ్గవిషయమైనప్పటికీ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ మరియు ప్రవేట్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉన్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలలు మొదటి సంవత్సరం విద్యార్థుల నుండి అడ్మిషన్లు మాత్రం చేసుకుంటూ విద్యార్థుల నుండి వేలా రూపాయల నుండి మరియు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ ఉన్న జిల్లాలో ఆర్. ఐ ఓ గారు జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహించకుండా ఉన్నా కూడా ఏమాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు ప్రవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ పాటించకుండా జూనియర్ లెక్చరర్ ల ను మరియు సిబ్బందిని కాన్వాసింగ్ చేపించుకుంటూ పన్నెండు నెలల వేతనం ఇవ్వకుండా సిబ్బంది చేత పనిచేపిచ్చుకుంటూ ఉన్నాయి. ప్రభుత్వ నిబంధన లను పాటించకుండా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉన్నటువంటి జూనియర్ కళాశాలల యొక్క గుర్తింపు రద్దు చేయాలని ఆయన అన్నారు ఆర్ఐఓ గారు జిల్లా స్థాయిలో జూనియర్ కళాశాలలోఎక్కడ తరగతులు నిర్వహించకుండా ఉన్నా కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తూ ఉన్నారో అర్థం కాలేదని వారు సందరరేగా తెలియజేశారు ఆర్ ఐ ఓ గారు తరగతులు నిర్వహించని కళాశాలలను తనిఖీ చేసి నోటీసులు జారీ చేయాలని వాటి వివరాలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా ప్రవేట్ మరియు కార్పొరేట్ కళాశాలలో ఎటువంటి మౌలిక సదుపాయాల లేనప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్న అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు సందరరేగా తెలియజేశారు ప్రభుత్వం నిర?యించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఉన్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేసవి కాలంలో ఉదయం నుండి సాయంకాలం వరకు విద్యార్థులు ఉండాలి కాబట్టి వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారి సందరరేగా తెలియజేశారు ఇంటర్మీడియట్ అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకొని తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపునిస్తామని వారి సందరరేగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కడప పట్టణ అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణు, మాధవ్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,




కర్నూలు పల్లె వెలుగు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హల్ లో వివిధ విభాగాల %ుాణం% తో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ:-** ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్ గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్ఓడిలకు ఆదేశించారు. ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. ఒపి మరియు ఐ పి, డిశ్చార్జ్ అన్ని డేటాను ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు.

**పలు విషయాలపై సమీక్ష** ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన ఉండాలని అన్నారు. పేషెంట్ కు సంబంధించిన ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ను ప్రతిష్టకంగా అమలు చెయ్యాలి అని అన్నారు.క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించలని సంబంధించిన హెచ్ఓడిలకు ఆదేశించారు. క్యాజువల్టికి వచ్చే పేషంట్లకు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఒపి మరియు ఐపి విభాగాలలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ నెల 19వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ఆసుపత్రి లోని పర్యటన ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, డా.సీతారామయ్య, %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్ఓడీస్, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి, మలేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ఈనెల 11న నంద్యాలకు రాక




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08 . పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న అర్జీదారుల సమావేశమునకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక ృష? ఈనెల 11 వ తారీకు నంద్యాలకు వస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి హాజరైనారు .అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం రంగ నాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారు వారికి ఇంటి స్థలాల కోసం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గత మూడు నెలల నుండి దశల వారిగా అర్జీదారులతో ఆందోళనలు నిర్వహిస్తూ సచివాలయాల లో. ఎమ్మార్వో కార్యాలయంలో . వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి హౌసింగ్ కు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఈ సమస్యలపై ఈ నెల 11 వ తారీకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక ృష? గారు రావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు .

## హోరా హోరీగా పొటేళ్ల పోటీలు



కొత్తపల్లి- పల్లె వెలుగు: మండలంలోని ఎదురుపాడు గ్రామం లో శ్రీరామనవమి పర్వదినం, సీతారాముల రథోత్సవం సందరరేగా గ్రామస్తుల సహకారంతో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం పొటేళ్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు హోరా హోరీగా జరిగాయి. ఈ పోటీలలో పొటేళ్లు ఒకదానితో మరొకటి పోటా పోటీగా తలపడ్డాయి. ఈ పోటీల బరిలో సుమారు 13 పొటేళ్లు తలపడగా మొదటి బహుమతి రూ.8000 పగిద్యాల మండలం ప్రాతాకోట లోకేష్ కు చెందిన పోటేలు గెలుచుకున్నది. రెండవ బహుమతి రూ.5000 పగిడాల గ్రామంకు చెందిన ధీర పోటేలు సొంతం చేసుకున్నది. మూడవ బహుమతి రూ.3000 మిడుతూరు మండలం రోల్లపాడు గ్రామానికి చెందిన అంజి పోటేలు గెలుపొందింది. నాల్గవ బహుమతి రూ.2000 పాములపాడుకు చెందిన రవి పోటేలు గెలుచుకుంది.ఈ హోరాహోరీపోటేళ్ల పోటీలను పోటీలను తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాల తో పాటు, నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి ప్రజలు ఇంట్లో వచ్చి చూసి ఆనందపరవసులయ్యారు.



## పేదలపై వంట గ్యాస్ ధర పెంపు సిగ్గు సిగ్గు

### -పేద ప్రజల పైన భారం వంట గ్యాస్ ధర పెంపు పై నిరసన




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08 . పల్లె వెలుగు):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంటగ్యాసుపై 50 రూపాయలు పెంచడానికి నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సాయిబాబా నగర్ వైయస్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ ఎస్ సుశీలమ్మ. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూముని శ్రీనివాసులు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు జి.హరినాథ్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గతంలో వంటగ్యాస్ ధర 650 రూపాయలు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దసలవారీగా పెంచుతూ పోగా సబ్సిడీ పోను 900 రూపాయలు చేరడము సామాన్యుడు వంటగ్యాస్ కొనే స్థితి లేదని మరి కట్టెల పొయ్యి మీదనే వంట చేసుకునే దుస్థితికి చేరిందని విమర్శించారు.ఇప్పటికీ దేశంలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడు తినలేని కొనలేని పరిస్థితిలో ఉండగా వంటగ్యాస్ పెంపుతో ప్రజల పైన మరింత భారం పెరుగుతుందని మహిళలకు అన్ని రకాల ఆదుకుంటామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పాలన చెబుతూనే మరోవైపు పేద ప్రజలపై భారం మోపడం న్యాయమా వెంటనే పెంచిన వంటకాలు ధరను తగ్గించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## నూతన వస్త్రధారణ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



నాగల్ గిద్దమండలం ఏప్రిల్/8/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామంలో గైనీ చంద్రకాంత్ మాస్టర్ తన పిల్లలకు పట్టువస్త్రాలు కర్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి వచ్చి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సచిన్ పాటిల్, మాజీ ఎంపీటీసీ శేరికర్ పండరి నాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీమ్, అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి,మాజీ స్కూల్ చైర్మన్ రాజు,టెంట్ హౌజ్ యజమాని రఘు,విజయ్ కుమార్,మాస్టర్ జగన్నాథ్ బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలం ఏప్రిల్ 8 పల్లె వెలుగు** చైత్రమాసంలో పౌర?మి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా (08.04.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ



మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# ఆశా వర్కర్ల సమీక్షా సమావేశము



### లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టండి
### జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి
### డాక్టర్ నాగ ప్రసాద్ బాబు

**ఓర్వకల్లు పల్లె వెలుగు** ..హుస్సైనపురం పిహెచ్సి లో నిర్వహించిన ఆశా సమీక్షా సమావేశము నందు జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గర్భవతులను త్వరగా గుర్తించి తప్పకుండ 12 వారాలలోపు ఆర్సిహెచ్ పోర్టల్ లో నమోదు చేయించి వారికి తప్పకుండ అన్నీ ఆరోగ్య సేవలు అందించాలి . ఎవరికైనా కడుపునొప్పి త్వరగా ఆయాసం, నీరసం, కాళ్ళవాపు, ఎర్రబట్ట కావడం, జ్వరము లేదా మూర్ఛసంబంధిత లక్షణాలు ఉన్నట్లయితే ప్రమాదకరం అని గుర్తించి వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలపాలి . ముఖ్యంగా గర్భవతులు మాంసకృత్తులు, ఆకు కూరలు, కాల్షియం, విటమిన్స్, కొవ్వు పదార్థములు పోషకాహారం తీసుకొనవలసిన అవసరము ఉన్నది. ప్రతి గర్భిణీ స్త్రీ నాలుగు సార్లు డాక్టర్ వద్ద %ఎప్రసవనిఐజూ% చేయించుకోవాలి . తప్పకుండ ప్రతి గర్భిణీ స్త్రీ కి బర్త్ ప్లానింగ్ చేస్తూ గర్భవతు లను డెలివరీ కి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివెరి అయ్యేటట్లు మోటివేట్ చేసి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించాలి అని తెలిపారు. ఆ వివరాలను %ూచీవి ఖజూజూ% నందు నమోదు చేయాలి. బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఆ తర్వాత తల్లిపాల తో పాటు అదనపు ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలని ఈ విషయాలను పాలిచ్చుతల్లులకు తెలపాలని తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్నా ఎన్సిడి స్క్రీనింగ్ సర్వే, పివిఎజీవైపై ఎన్రోల్మెంట్ని ని ఇంప్రూవ్ చేయాలని తెల్పరు. పిల్లలు అందరికీ వ్యాధినిరోధక టీకాలను తప్పకుండ అందరి పిల్లలకి



వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డెమో, శ్రీనివాసులు మాట్లాడుతూ లింగ వివక్షత నిర్మూలన , గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ( %ూజ ఐూదీఱు ూశ్% ) మరియు ఆడపిల్లల ప్రాముఖ్యత పై అవగాహనలో భాగంగా వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరమని , దీన్ని అరికట్టాలని ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అదే " గర్భస్థ పిండ పరీక్ష ప్రక్రియ నియంత్రణ మరియు దుర్వినియోగ నివారణ చట్టం -1994" అని వివరించారు. ఈ కార్యక్రమములో %ూఃజ% వైద్యాధికారి రేఖా, డిసిఎం ప్రసాద్ ,వైద్య ఆరోగ్య సిబ్బంది ,ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పిఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

### శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి తిరుణాల
### పురస్కరించుకుని పోటీలు.

**జూపాడు బంగ్లా మార్చి 8 పల్లె వెలుగు )** మండలంలోని తర్తూరు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి తిరునాళ్లను పురస్కరించుకొని రెండు రోజుల ఎద్దుల పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రమణారెడ్డి, సీఎం రామ్మోహన్ రెడ్డి, మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మొదటి బహుమతి రూ. 40,000 దాత పెద్ద బాలన్న కుమారుడు కిరణ్ కుమార్ నయారా పెట్రోల్ బంక్ కొనిదేల గ్రామం రెండవ బహుమతి రూ. 30,000 దాత ఐసర్ ట్రాక్టర్ షోరూమ్ ఎల్లారెడ్డి, నందికొట్కూర్, మండడి దొరబాబు రెడ్డి తరిగోపుల మూడవ బహుమతి రూ. 20,000 దాత. కోట్ల సీతారెడ్డి గారి కుమారుడు సంతోష్ రెడ్డి తరిగోపుల నాలుగవ బహుమతి రూ 15,000 దాత. పెద్ద బాలన్న కుమారుడు కిరణ్ కుమార్ నయారా పెట్రోల్ బంకు కొణిదెల గ్రామం ఐదవ బహుమతి రూ. 10,000 లు దాత సాఫూర్ మనోహరపు నన్నూర్ గ్రామం, బహుమతులు ను ఇవ్వనున్నారని తెలిపారు.

పెద్ద బండ- సీనియర్ విభాగం - ఈనెల 15.4.2024 తేదీన జరుగు పోటీలు మొదటి బహుమతి రూ. 70,000 దాత.( మంత్రి శివానందరెడ్డి గారు) టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్, రెండవ బహుమతి రూ 50,000 దాత.( బి.కె.సింగ్, అగ్రసేని చిట్స్ అండ్ బిల్డర్స్ కర్నూల్) మూడవ బహుమతి రూ. 30,000 దాత. గుండ్రెడ్డి రాఘవరెడ్డి అండ్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి మండ్లేము గ్రామం, నాలుగో బహుమతి రూ. 20,000 దాత. ఏ నారపురెడ్డి( కొత్తపల్లి మండలం టిడిపి అధ్యక్షుడు) కొక్కెరంచ, ఐదో బహుమతి రూ. 10,000 దాత. బేతి జయన్న( సౌజన్య డోర్స్ అండ్ ఫర్నిచర్స్ ) బహుమతులు ఇవ్వనున్నారని తెలిపారు. ఆసక్తిగలవారు ప్రవేశ రుసుము రూ. 600 చెల్లించాలన్నారు. ముఖ్య అతిథులుగా నంద్యాల మంత్రి శివానందరెడ్డి పార్లమెంట్ ఇంచార్జ్, గిత్త జయసూర్య నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు హాజరవుతారని తెలిపారు. నియమ నిబంధనలు వర్తించును. తుది నిర?యం కమిటీ వారిదే, ఈ కార్యక్రమంలో కడియం వెంకటేశ్వర్లు యాదవ్ జూపాడుబంగ్లా మండల టిడిపి అధ్యక్షులు, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సి గిరీశ్వర్ రెడ్డి, మద్దికుంట నాగార్జున టిడిపి నాయకులు తరిగోపుల, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మిడుతూరు కాతారమేష్ రెడ్డి, పగిడాల మండల టిడిపి అధ్యక్షులు పలుసాని మహేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి గారి వెంకట్రామిరెడ్డి తర్తూరు, తదితరులు పాల్గొన్నారు.

## యాక్సెస్ హెల్త్ కేర్, చెన్నై వారి సేవలు స్ఫూర్తిదాయకం-
## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప చీఫ్ బ్యూరో 8 పల్లె వెలుగు** కొత్త కలెక్టర్ కార్యాలయము, కడప నందు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన 'కృత్రిమ కాళ్ళు పంపిణీ' కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడింది.మార్చి 6, 7 తేదీలలో 219 మంది కాలు కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు కాళ్ళ కొలతలు తీసుకోవడం, వారందరికీ ఈ రోజు అనగా ఏప్రిల్ 8 వ తేదీ న యాక్సెస్ హెల్త్కేర్ %ం%ఫ్రీడమ్ ట్రస్ట్ చెన్నై, స్పాన్సర్లు తోడ్పాటుతో ఆధునిక కృత్రిమకాలు ఒక్కొక్కటి 51000 రూపాయల తో మొత్తము సుమారు 67 లక్షల రూపాయల విలువ చేసే ఆధునిక కృత్రిమ కాళ్ళు అమర్చడం , ఇంత తక్కువ రోజులలో లో ఈ



కార్యక్రమం అదుతంగా పూర్తి చేయడం జరిగింది. ముఖ్య అతిథులు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ, 'ఈ సేవా కార్యక్రమం నిరాడంబరంగా ఎంతో ప్రభావవంతంగా జరగడం హర్షణీయాంశం. వీరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరగాలి' అని అన్నారు. ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ సుందర్ మాట్లాడుతూ, ఫ్రీడమ్ ట్రస్ట్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉంది. మేము మరిన్ని సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నాం' అని తెలిపారు. యాక్సెస్ హెల్త్ కేర్ ప్రతినిధి ఇలవేందన్ మాట్లాడుతూ ఈ రోజు వై ఎస్ ఆర్ జిల్లా లో వికలాంగుల కొరకు స్పాన్సర్ చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ట్రస్ట్ మెంబర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్పాన్సర్ చేసిన యాక్సెస్ హెల్త్ కేర్ సంస్థ వారిని, జిల్లా కలెక్టర్ వారి సహకారాన్ని మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఆర్ వి క్రిష్ణ కిషోర్ మరియు వారి సిబ్బంది సేవలను ప్రశంసించారు. సహాయ పరికరాలు పొందిన విభిన్న ప్రతిభావంతులు వారి జీవితంలో ముందుకు వెళ్లేందుకు స్ఫూర్తిని పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే 5శాతం తగ్గింపు

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ఈ నెలాఖరు లోపు చెల్లిస్తే 5శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం పన్ను ఈనెల 30లోగా చెల్లించే వారందరికీ 5% రిబేట్ వర్తించేలా ప్రభుత్వం నిర?యం తీసుకుందని



తెలిపారు. ఈ నెలాఖరు లోపు చెల్లించిన వారికి 5శాతం తగ్గింపు ఇవ్వనున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి.
### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు** నగరంలో ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 17 వార్డు లో గల దాసరి మఠం, పలణి థియేటర్ సందు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు చోట్ల బోర్లు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. వినియోగంలో లేని బోర్లలోని నీరు త్రాగడం వలన వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వినియోగిస్తున్న వాటిని మరమ్మతులు చేయించాలని అన్నారు. అలాగే ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా అధికారులు చూడాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీధికి, ఇంటికి చెత్త బండి వెళ్ళి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ మహేష్, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోషకాహార పక్షోత్సవాలు
### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారిశాంతి కళ



**కర్నూలు పల్లె వెలుగు** .....జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి. శాంతి కళ కల్లూరు నందలి 9 వ అంగన్వాడి కేంద్రములో జరుగుచున్న పోషకాహార పక్షోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషకాహార పక్షోత్సవాలను 08.04.2025 నుండి 22.04.2025 వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయము తో నిర్వవహిస్తున్నట్లు తెలిపారు . ముఖ్యంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసుర్లు( %మీూవూ%) , ఆరోగ్య కార్య కర్తలు , ఆశా కార్యకర్తలు , అంగన్వాడి కార్య కర్తలు సమన్వయము తో ఈ క్రింది విషయాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. మొదటి 1000 రోజుల సంరక్షణ ( గర్బదారణ సమయం 270 రోజులు ం బిడ్డకు 2 సం %××% వయస్సు అనగా 730 రోజులు వరకు ) తల్లి మరియు బిడ్డలలో ఫోషకాహార లోప నివారణ పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవనశైలి బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే పట్టి0చడం బిడ్డకు 6 నెలల తరువాత అను బంద ఆహార ఆవశ్యకత వ్యాదినిరోదక టీకాల ప్రాముఖ్యతపై అవగాహన ఫోషకాహార ప్రదర్శన శాలల ద్వారా అవగాహన పై విషయాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం వల్ల మాతా , శిశు ఆరోగ్యం మెరుగుపడి మాతృ మరియు శిశు మరణాలను నివారించవచ్చునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో %జఖూా% అనురాధ , అంగన్వాడి సుపర్వైసర్ లు , అంగన్వాడి కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2600 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం,
## సీఐ కిషోర్ కుమార్,



**ఆత్మకూరు ఏప్రిల్08 పల్లె వెలుగు ,** మండల పరిధిలో ఇందిరేశ్వరం గ్రామం 4.కిలో మీటర్ దూరం అటవీప్రాంతంలో మంగళవారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు, తయారీకి సిద్ధంగాఉన్న 2600లీటర్లబెల్లం ఊట నునంద్యాలజిల్లాఎక్సైజ్.సూపరింటెండెంట్ రవికుమార్,ఆదేశాల మేరకు సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు, ఈసందర్భంగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసంచేసికేసునమోదుచేశామన్నారు, నాటుసార తయారీ విక్రయం రవాణా చట్టరీ నేరమని అన్నారు అలాగే సారా త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమై న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు,.ప్రతి గ్రామానికి సారా లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే ఆయా గ్రామాల ప్రజలకు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు,సదరు సమాచారం కొరకు 14405 టూల్ ఫ్రీ నెంబర్ సమాచారం ఇవ్వగలరు, సారాపై ఎలాంటి సమాచారం తెలిపిన 9440902585,9177299067, 8328307774. నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,




## ధ్వజ శిఖర కలిశ ప్రతిష్ట సందర్భంగా
## హోమాలు, మరియు ధ్వజ స్తంభం గ్రామోత్సవం.





**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 08 పల్లె వెలుగు** రుద్రవరం మండల కేంద్రంలోని పడమటి వీధిలో గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ధ్వజ శిఖర కలిశ ప్రతిష్ట లో భాగంగా ధ్వజ స్తంభానికి సోమవారం రాత్రి జలాతివాసం నిర్వహించారు. అనంతరం సోమవారం ఉదయం దేవసాస్నం నందు యంత్రాలకు అభిషేకం, జపాదులు, ఆవాహిక దేవతల హోమములు, రుద్ర హోమము, సుదర్శన హోమము, హనుమత్ హోమము నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభాన్ని మేళ తాళాలతో, చెక్కభజనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం ధాన్యాదివాసం, మహా మంగళ హారతి, తదుపరి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలలను భిక్షాటన వినియోగిస్తే తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8, పల్లె వెలుగు** బాలలతో భిక్షాటన చేయించిన, ఇతర పనులకు వినియోగించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లతో సమావేశమై బాలల సంరక్షణ పై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా బాలలను భిక్షాటనకు వినియోగిస్తే తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బాలల సంక్షేమానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నదని, ఇటువంటి చర్యలు ఉపేక్షించేది లేదన్నారు. అలాగే ప్రతి ఒక్క బాల బాలికలను విధిగా పాఠశాలలో చదివించాలని, ప్రభుత్వం బాలలకు మంచి విద్యను అందించడంతోపాటు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులపై పిల్లల ఆర్థిక భారం పడకూడదని ఆలోచన చేసిన ప్రభుత్వం ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో మంచి మౌలిక వసతులను కూడా కల్పించడం జరిగిందని, ఇన్ని సౌకర్యాలు, సహాయం ప్రభుత్వం నుండి అందుచున్న విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను పాఠశాలలకు పంపి బాగా చదివించాలని, వేరే పనులలో పిల్లలను పెట్టకూడదని సూచించారు. వేరే పనులకు పిల్లలను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు బాలలతో భిక్షాటన చేయించినట్లుగా కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ డి.సి.పి.యు ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.నెహెమ్యా సెల్ నెంబర్ 9391975617 కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా బాలలతో భిక్షాటన చేస్తున్నట్లుగా కనిపిస్తే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి మాట్లాడుతూ ఇటీవల జిల్లా బాలల సంరక్షణ కార్యాలయము, పోలీసు సిబ్బంది కలిసి ప్రత్యేక రెస్క్యూ డ్రైవ్ ద్వారా 14 మంది భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వారి మౌఖిక ఆదేశాల మేరకు లైసెన్సు పొందిన ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలలో



తాత్కాలిక వసతి కల్పించడం జరిగిందని వివరించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్ రాజేష్ జిల్లాలో భిక్షాటన చేస్తున్న, ర్యాప్పికింగ్ చేస్తున్న 14 మంది బాలల యొక్క వివరాలను తెలియజేస్తూ బాలల సంక్షేమ సమితి వారు ఇచ్చిన సోషల్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఆర్డర్ ఆధారంగా జిల్లా బాలల సంరక్షణ కార్యాలయము సిబ్బంది ద్వారా హోమ్ ఎంక్వయిరీ నిర్వహించి నివేదికను బాలల సంక్షేమ సమితికి సమర్పించడం జరుగుతుందని, సోషల్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఆధారంగా బాలల సంక్షేమ సమితి బాలల భవిష్యత్తు ద ృష్ట్యా తదుపరి నిర?యం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సభ్యులు పి.వెంకటేశ్వరరావు, సి.హెచ్. రాజేశ్వర రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్ తో నేర నియంత్రణ ప్రజల భద్రతకు భరోసా



**నంద్యాల క్రైమ్ . ఏప్రిల్ 08 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత విస్త ృతంగా చేపట్టాలని ఆదేశించడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానం వచ్చింది వ్యక్తులను విచారణ చేస్తూ వారి వివరాలపై ఆరా తీశారు.వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.వాహనాలు డ్రైవింగ్ చేయనప్పుడు తప్పనిసరిగా వాహనల ధ్రువపత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 కు కాల్ చేసి గాని, పోర్టల్ లో మీ తెలియజేసి సహాయం పొందాలని లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ సంప్రదించి పోలీసు వారి సహాయం పొందాలని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా శక్తి టీం బ ృందాలు స్కూలు, కాలేజీలు, షాపింగ్ మాల్స్ ముఖ్యమైన కూడళ్ళు, నేరాలు జరిగే ప్రదేశాలు మొదలగు ప్రాంతాలలో విసిబుల్ పోలీసింగ్ చేయడంతో పాటు శక్తి యాప్ యొక్క ప్రయోజనాలను తెలియజేస్తూ మహిళల సెలోఫోన్లలో రిజిస్ట్రేషన్ చేయించడం జరుగుతుంది.



# పిఎంఎజివై ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించండి



## -ప్రజా అవసరాల మేరకు కృషి చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08 .పల్లె వెలుగు ):**ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివ ృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివ ృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివ ృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని సంబంధిత అధికారులు, సర్పంచ్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతంలో సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద గ్రామాలను అభివ ృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంటు సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకొని అభివ ృద్ధి చేసేవారన్నారు. ఇందుకు అనుబంధంగా ఈ పథకాన్ని ఇంకా ప్రధానంగా ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వారిని అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు.చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబులూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిద్దూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివ ృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన వారు ఎంతో మంది ఉన్నాయని వారిలో నైపుణ్యాన్ని అభివ ృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చన్నారు. సోలార్ ఫలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నుండి నీరు తీసుకోవచ్చు అని, గ్రామాల్లో చాలా వరకు స్మశాన వాటికలో అభివ ృద్ధి చేసి వీధి దీపాలు, స్నానపు గదులు, పూల మొక్కల పెంచొచ్చన్నారు. గ్రామాల్లో అందరి ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ పరంగా గ్రామ పంచాయతీ ఒక డ్రోన్ కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చు లాంటి అంశాల ద్వారా గ్రామ అభివ ృద్ధి ప్లాన్ తయారు చేసేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గ్రామ సర్పంచులకు, ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలన్నారు.గ్రామాల్లో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే వారి కోసం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయవచ్చన్నారు. గ్రామ ఖర్చును తగ్గించు గ్రామ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి రోడ్లు ఉపాధి హామీ పనుల ద్వారా ఇంకా ఐదు వందల కోట్లకు అనుమతులు ఇవ్వడానికి కలెక్టర్ కు అవకాశం ఉంటుందని అందుకు సిసి రోడ్లు, బిటి రోడ్లు కాకుండా గ్రామాల అభివ ృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ ఉన్న ప్రతి ఇంటి పైన సోలార్ ఫలకల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కిలో వాట్ కు 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు రుణం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటీసీ, పంచాయతీ సెక్రటరీ ఇళ్లపై ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి బయో గ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామ సర్పంచులకు వివరించారు.

# అరటి,పసుపు పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్



**మహానంది,ఏప్రిల్ 08 పల్లె వెలుగు –** గత నాలుగు రోజుల క్రితం గాలివానకు దెబ్బతిన్న అరటి,పసుపు పంటలను ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ మంగళవారం పరిశీలించారు.మహానంది మండలంలోని పలు గ్రామాల్లో గాలివానకు దెబ్బతిన్న అరటి,పసుపు పంటలను పరిశీలించి అరటిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.రాబోవు పక ృతి వైపరీత్యాల ద ృశ్య ఏటవాలుగా వాలినటువంటి చెట్లకు చుట్టూ మట్టి గుమ్ములు వేయాలని,కర్రలు లేదా వైర్ చుట్టుకుని,అలాగే ఎక్కువ నీరు నిల్వ ఉంటే కాలువలు తీసి పక్కకు విడవాలని ఇలా చేసుకుంటే కొంతమేర అరటి గెలలను కాపాడుకోవచ్చు అన్నారు.పసుపు రైతులు ప్రస్తుతం హార్వెస్టింగ్ చేసి ఉడకపెట్టుకున్న వారు కల్లాలలో ఆరబెట్టుకున్న సమయంలో వర్షాలు వచ్చే సూచనలు ఉన్నప్పుడు టార్పాలిన్ పట్టతో కప్పుకొని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఏఏ వసుంధర,రైతులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరానికి తొండూరు ఎంజేపీ కళాశాల రెడీ





## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**కడప(పులివెందుల) చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు** వచ్చే విద్యా సంవత్సరం నాటికి అసంపూర్తిగా నిలిచిపోయిన తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, పులివెందుల టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవితో కలిసి తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాలను మంత్రి సవిత మంగళవారం పరిశీలించారు. ప్రతి భవనం, ఇతర గదులను క్షుణ్నంగా పరిశీలించారు. ఎంతమేర పనులు జరిగాయి... నిధులు ఏ మేరకు అవసరమో కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల విద్యకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. కార్పొరేట్ కు ధీటుగా బీసీ విద్యార్థులకు విద్య అందించాలనే లక్ష్యంతో ఎంజేపీ స్కూళ్ల అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి సారించారన్నారు. 2014–19 మధ్య కాలంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, 65 ఎంజేపీ స్కూళ్లను సీఎం చంద్రబాబునాయుడు మంజూరు చేశారన్నారు. ఆనాడు మంజూరు స్కూళ్లల్లో తొండూరు ఎంజేపీ కళాశాల ఒకటన్నారు. వెయ్యి మంది విద్యార్థులు విద్య అభ్యసించేలా విశాల ప్రాంగణంలో స్కూల్, కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. 2019 తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, తొండూరు ఎంజేపీ కళాశాల అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇదే విషయమై అసెంబ్లీ సమావేశాల్లోనూ చర్చించామన్నారు.

**రూ.10 కోట్లు మంజూరుకు క ృషి** తొండూరు ఎంజేపీ కళాశాల పూర్తికి రూ.10 కోట్లు అవసరమని అధికారులు తెలిపారని మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై సీఎం చంద్రబాబునాయుడు ద ృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు క ృషి చేస్తానన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన తొండూరు ఎంజేపీ స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇటీవల అసంపూర్తిగా నిలిచిచిపోయిన కొన్ని ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

**బీసీ విద్యార్థులను గాలికొదిలేసిన జగన్** నా బీసీలు...అంటూ వెనుబడిన తరగతుల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్, వారిని పట్టించుకోవడం మానేశాడని మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి బీసీ విద్యార్థులను, వారి చదువులను సైతం గాలికొదిలేశారన్నారు. 2014–19లో టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ స్కూళ్లు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా పట్టించుకోలేదన్నారు. సొంత నియోజక వర్గంలోని తొండూరు ఎంజేపీ కళాశాల నిర్మాణం కూడా పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిరీ?త గడువులోగా పరిష్కరించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8, పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజిఆర్ఎస్) ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులును నిర?త గడువులోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలి.

**జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి** మంగళ వారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై, డివిజన్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షిస్తున్న, లక్ష్యం మేరకు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, గ ృహ నిర్మాణం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలలో ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని సంబంధిత అధికారులు ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ వహించాలన్నారు. ఫిర్యాదుదారులకు నోటీసు ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఫిర్యాదులు ముగించరాదన్నారు. పిర్యాదుదారు సంత ృప్తి పడే విధంగా సమస్య పరిష్కారం కావాలన్నారు. మండల స్థాయి కమిటీలు సమావేశ మై పిర్యాదులు పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిర్దేశించిన గడువులోపుగా ఫిర్యాదుల పరిష్కరించేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సిబ్బంది ఆయా అధికారులకు ఫోన్ చేసి చెప్పడం జరుగు తోందని, అధికారులు తక్షణమే స్పందించి ఫిర్యాదులు పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు , సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డిపిఓ కె.అరుణశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.గణపతిరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యు.మంగపతి రావు, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఐ.సి.డి.ఎస్ పిడి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.




# బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

**బనగానపల్లె ఏప్రిల్ 8 పల్లె వెలుగు** బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాలమేరకు 2025–2026 సంవత్సరమునకు బనగానపల్లె బార్ అసోసియేషన్ లో నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది ఎం. బాబా వలి మంగళవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న సీనియర్ న్యాయవాది

కె. ఖాజా హుస్సేన్ సాహెబ్ ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకోగా జనరల్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది సి. శ్రీనివాస మూర్తి ని,వైస్ ప్రెసిడెంట్ గా ఎస్. జాకీర్ హుస్సేన్



ను,జాయింట్ సెక్రటరీ గా ఎస్.ఎండి.అల్లావుద్దీన్ ను, కోశాధికారిగా కె.విజయ్ భాస్కర్ ను,

లైబ్రరీ సెక్రటరీ గా జి.ముజహీర్ హుస్సేన్ లు ,ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.ఈ సందరరేగా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన



కె. ఖాజా హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీనియర్ న్యాయవాదులకు మరియు జూనియర్ న్యాయవాదులకు మరియు మహిళా న్యాయవాదులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే సంవత్సర కాలంలో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి క ృషి చేయడం శిధిలావస్తలో ఉన్న కోర్టు భవనముల స్థానంలో నూతన కోర్టు భవనము నిర్మాణమునకు క ృషి చేస్తానని ఏడి ఎం మరియ పీడం కోర్టు మరియు సబ్ కోర్టు ఏర్పాటు చేయుటకు హై కోర్టు వారి ద ృష్టి కి తీసుకొని వెళ్లి త్వరగా ఏర్పాటు చేయుటకు క ృషిచేస్తాను అని తెలియచేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు



### సీఎంపర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

**ఆగిరిపల్లి /ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 8 : పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిఈనెల 11వ తేదీ అగిరిపల్లి లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ నెల 11 వ తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను ఆగిరిపల్లిలో నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారన్నారు. బలహీనవర్గాల పనిస్థలం వద్దకు వెళ్లి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకుంటారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించేవిధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు, రజకులు వంటి బలహీనవర్గాలకు వారికి అవసరమైన పనిముట్లు అందించడంతోపాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజకవర్గంలో సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందరరేగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు,మరియు బహిరంగ సభకు సంబందించిన అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్ కు



ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ సభలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు, వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. హెలీప్యాడ్ , బహిరంగ సభ ల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ ,బి,స్మరణ్ రాజ్, తహసీల్దార్ ప్రసాద్, , ఎంపిడిఓ,వేణు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష?, శ్రీనివాసు,ఎ, సతీష్, గణేష్,నాని, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరణ చేసిన ఎంపీటీసీలు.



**పాములపాడు ఏప్రిల్ 8పల్లె వెలుగు :-** దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్న కూడా ఎంపీపీ నిధులు మాకు ఇవ్వకుండా, సంబంధం లేని వాళ్ళకి ఇస్తున్నారని పాములపాడు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీలు (బాయ్కాట్) బహిష్కరణ చేయడం జరిగింది. ఎంపీటీసీలు బహిష్కరణ చేయడంతో సభ నిర్వహించడానికి పోరంలేదని సమావేశాన్ని ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ వాయిదా వేయడం జరిగింది. ఈ సందరరేగా ఎంపీడీవో కార్యాలయం మెట్లపై ఎర్రగూడూరు ఎంపీటీసీ- బి.దర్గా బాయి, మద్దూరు ఎంపిటిసి- ఎన్. బషీర్ అహేమ్మద్, బానుముక్కల(వైస్ ఎంపీపీ-1) ఎంపీటీసీ-బండ్లమూరి.వెంకటేశ్వర్లు, రుద్రవరం ఎంపీటీసీ-సంజపోగు.అరుణ, జూటూరు (వైస్ ఎంపీపీ-2)ఎంపీటీసీ-కొండ. వరలక్ష్మి, పాములపాడు ఎంపీటీసీ- నల్లమల.రమాదేవి, వేంపెంట ఎంపీటీసీ- బోనాల.లక్ష్మీదేవి, వాడాల ఎంపిటిసి-గడ్డం.సరస్వతమ్మ,, మండల కో ఒప్టెడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, తదితరులు సర్వసభ సమావేశాన్ని బహిష్కరించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందరరేగా ఎంపిటిసిలు మాట్లాడుతూ నిబంధన ప్రకారం ఎంపీపీ- టి.సరోజినీ వర్ధినియా నిధులను మండలంలోని ఆయా గ్రామాల ఎంపిటిసి లకు ఇవ్వాలి, కానీ ఈమె దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కూడా నిధులు ఎంపీటీసీలకు కాకుండా, ఎటువంటి సంబంధం లేని ఇతరులకు ఇస్తున్నారని, దిశా నిర్దేశం చేయవలసిన ఎంపీడీవోలు కూడా ఎంపీపీ నిధులు కేవలము ఎంపిటిసిలకు ఇవ్వాలని చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న వైసిపి గవర్నమెంట్ లో మాకు నిధులు ఇవ్వలేదని, ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం లోనైనా ఇస్తారని ఆశగా ఉంటే, ఇప్పుడు కూడా ఎంపీపీ నిధులను ఇతరులకు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించడం జరిగింది. మేము కూడా మా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలా వద్దా, మీరే చెప్పండి అని అన్నారు. మాకు న్యాయపరంగా నిధులు మంజూరు చేసే వరకు, వచ్చే సర్వసభ్య సమావేశాలను కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

### 5 రోజులపాటు శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకు విశేష పూజా కార్యక్రమాలు.
### ఆలయ కమిటీ,శ్రీవారి సేవా కమిటీ సభ్యులు..

**మహానంది ఏప్రిల్ 08 పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ముందుగా భగవత్ ప్రార్థన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం,అంకురార్పణ, కలశస్థాపన, గరుడ ప్రతిష‘, చతుస్థానార్చన, ధ్వజారోహణం, సంతాన,దేవతా ఆహ్వానం, భేరి పూజ, మూల మాత్ర హెూమములు, లఘు పూరా?హుతి, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందరరేగా 9వ తేది బుధవారం ద్వాదశి రోజున చతుస్థానార్చన, మూల మంత్ర హెూమములు వాస్తుపూజ, లఘు పూరా?హుతి, చతుస్థానార్చన శ్రీ మహా సుదర్శన హెూమం, లఘు పూరా?హుతి పూజల అనంతరం తీర్థప్రసాదాలు వితరణ ఉంటుందని ఆలయ కమిటీ, శ్రీ వారి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.10 వ తేది గురువారం త్రయోదశి రోజున



చతుస్థానార్చన, శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హెూమం, లఘు పూరా?హుతి సాయంత్రం చతుస్థానార్చన, లఘు పూరా?హుతి, ఎదురుకోల్లు, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని,11వ తేది శుక్రవారం రోజు చతుస్థానార్చన, లఘు పూరా?హుతి, తిరుక్కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం తిరువీధి సేవ గ్రామోత్సవం అనంతరం చతుస్థానార్చన,శ్రీ లక్ష్మీ హెూమం, లఘు పూరా?హుతి పూజలు జరుగుతాయన్నారు.12 వ తేది శనివారం పౌర?మి రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు చతుస్థానార్చన,చక్రస్నానం, ధ్వజా అవరోహణం, మహా పూరా?హుతి, సాయంత్రం ద్వాదశ ఆవరణ ప్రదక్షణ (ద్వాదశ ఆరాధన), శ్రీ పుష్పయాగం, ఏకాంతసేవ పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు.గ్రామంలోని ప్రజలు, పెద్దలు అందరూ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేయాలని కోరారు.

# మనం పని చేసే ఉద్యోగం పవిత్రంగా భావించాలి: జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్





**ఏలూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8పల్లె వెలుగు** ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఉద్యోగ నిర్వహణలో ఆసువు లు బాసిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు

6వ బెటాలియన్, ఏపీఎస్పీ, మంగళగిరి లో సేవలందించి విధి నిర్వహణలో అమరుడైన పీసీ 890 కోట్నాని తారక రామారావు సతీమణి రాంబా జయ శ్రీకి, కొడమంచిలి ఆదిలక్ష్మి భర్త మధు కుమార్ ఏఆర్పిసి 47 రాజమండ్రి అనువారూ లకు కారుణ్య నియామకం ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందరరేగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ, “పోలీసు విభాగంలో విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలను ప్రోత్సహించడం మరియు ఆదుకోవడం మా ప్రధాన బాధ్యత. అటువంటి కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ప్రభుత్వం చేపట్టిన కారుణ్య నియామక విధానానికి అనుగుణంగా ఈ నియామకం చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు ఘనంగా సన్మానం



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 07 :** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలో స్థానిక దేశం పార్టీ కార్యాలయము నందు సోమవారం మడకశిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎంపికైన గౌడన కుంట గ్రామానికి చెందిన విరుపాక్ష, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీ బాలాజీ ఇండస్ట్రియల్ యజమాని చంద్రశేఖర్ గుప్తా సతీమణి రత్నశ్రీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపిక పట్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ కృష?మూర్తి, రామిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా పీర్, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, నాగోనపల్లి మంజునాథ్ ఆధ్వర్యంలో రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, విరపాక్ష డైరెక్టర్లకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రత్న శ్రీ చంద్రశేఖర్ గుప్తా, వీరపాక్ష లు మాట్లాడుతూ తమను ఎంపిక చేసినందుకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ దేవత మారెమ్మ అమ్మవారి ఉత్సవాలకు సర్వం సిద్ధం



**సి.బెళగల్ పల్లె వెలుగు** సి.బెళగల్ మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో బుధవారం నిర్వహించే గ్రామ దేవత దేవర ఉత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. తిమ్మందొడ్డి గ్రామంలో కొలువై ఉన్న మారెమ్మ అమ్మవారి దేవరను మంగళవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించిన అనంతరం కుంభం కావులతో బుధవారం వేకువజావన ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. కావున మారెమ్మ అమ్మవారి దేవరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మారమ్మ అమ్మవారి దీవెనలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.

# హెూరాహెూరీగా సాగిన బండ లాగుడు పోటీలు



**సి బెళగల్ పల్లె వెలుగు** సి బెలగల్ మండలంలోని మారం దొడ్డి గ్రామంలో , సీతారామ కళ్యాణ మహెూత్సవ సందరరేగా ఆరు పండ్ల లోపు పాల బండ ఎడ్ల బండలాగుడు పోటీలను ఆలయ కమిటీ వారు మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. ఈ పోటీలో 10 జతల ఎద్దులు పాల్గొనగా ఐదు జతలు బహుమతులు గెలుచుకున్నాయి జి నత రెడ్డి రాయపురం వీరేష్ గౌడ్ ఇందువాస గ్రామానికి చెందిన ఎద్దులు 3777 అడుగులు దూరాన్ని లాగి మొదటి స్థానంలో, నిలిచాయి బి ఎల్ కే వెంకటగిరి కర్నూల్ వారి జత 3766.5 అడుగులు దూరాన్ని లాగి రెండో స్థానంలో నిలిచాయి. వంశీకృష? ఈడుగోనిపల్లి ఆర్కేపల్లి తిరుపతయ్య ల జత 3500 అడుగుల దూరాన్ని లాగి మూడో స్థానంలో, నిలిచాయి. బి ఎల్ కే వెంకటగిరి వారి జత 3079.2 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానంలో నిలుచగా. దేవదాసు బన్నూరు కర్నూలు జిల్లా వారి ఎద్దుల జత 2,565.6 అడుగులు దూరాన్ని లాగి 5వ స్థానంలో నిలిచాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతి టిడిపి సీనియర్ నాయకులు డి విషు?వర్ధన్ రెడ్డి 40 వేలు, రూ. రెండవ బహుమతి కే కృష?మూర్తి 30 వేల రూపాయలు మూడవ బహుమతి నూతనపల్లె రంగ ప్రసాద్ 20 వేల రూపాయలు నాలుగవ బహుమతి మధు రేలంగి15 వేల రూపాయలు ఐదవ బహుమతి పదివేల రూపాయలు ఎద్దుల యజమానులకు ఆలయ నిర్వాకులచేతుల మీదుగా బహుమతులు అందజేశారు

# ఘనంగా గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు.

### శ్రీ చోళమాంబ దేవికి ప్రత్యేక పూజలు,
### భారీ బైకు ర్యాలీ, కేక్ కట్ చేసిన తెలుగు తమ్ముళ్లు.



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 08:** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు శ్రీ చోళమాంబ దేవీ ఆలయం నందు సోమవారం ఉదయం శ్రీ చోళ మాంబా దేవికి అభిషేకం వివిధ రకాల పూజలను మండల అధ్యక్షులు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా పీర్, అమరాపురం పంచాయితీ కన్వీనర్ నాగరాజు, దేశం పార్టీ సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రత్నశ్రీ చంద్రశేఖర్, విరూపాక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం శ్రీ చోళమాంబ దేవి ఆలయము నుండి తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. దేశం పార్టీ కార్యాలయ ఆవరణలో.50 కేజీల కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ సందరరేగా తెదేపా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మడకశిర అభివృద్ధిలో గుండుమల తిప్పేస్వామి కీలక పాత్ర పోషిస్తున్నారని రాబోవు రోజుల్లో పార్టీ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి సేవలు చేసేలా దేవుడు చల్లగా, ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని, నిండు నూరేళ్లు కలకాలం కుటుంబ సభ్యులతో మరియు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పథకంలో నడిపించాలని కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సిసి కెమెరాలు ఏర్పాటు

### నేరాలు అదుపు, దొంగతనాల నివారణ చేయడం కోసమే సీసీ కెమెరాలు
### బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై పూజారి తిరుపాలు




**నందికొట్కూరు , ఏప్రిల్ 08(పల్లె వెలుగు ):** నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు నేతగానో ఉపయోగపడతాయని, దొంగతనాల నియంత్రణకు కూడా సీసీ కెమెరాల ద్వారా ఎవరినైనా గుర్తించి పట్టుకోవచ్చని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలో ఉన్న దేవాలయాలు, మసీదు లు, ప్రార్థన మందిరాలు ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. కెమెరాల ద్వారా అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. అంతేగాక సీసీ కెమెరా ద్వారా నేరాలు తగుముఖంపట్టే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెయిన్ రోడ్డు ,బస్టాండు, సెంటర్ తదితర వాటిల్లో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నామన్నారు .మానిటర్ ద్వారా ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తామని ఇప్పటివరకు నేను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వివిధ గ్రామాల్లో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని , ఆయా గ్రామాల్లో మహిళా పోలీసుల ద్వారా పర్యవేక్షణ చేస్తామన్నారు.

# దివంగత లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన అమరాపురం వైకాపా నాయకులు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 08:** రాప్తాడు లో టీడీపీ నేతల చేతిలో దారుణ హత్యకు గురైన వైయస్ఆర్‌సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని మంగళవారం పరామర్శించడానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమాల్లో భాగంగా అమరాపురం మండలం వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో బాధిత దివంగత లింగమయ్య కుటుంబీకులతో కాసేపు జరిగిన సంఘటనపై చర్చా గోష్టి నిర్వహించి ఘటనపై సంఘీభావం తెలిపినట్లు వైకాపా నాయకులు నారాయణప్ప, జీకే నరసింహమూర్తి, వుడుగూరు తిప్పయ్య, వీరాపురం సురేష్ తెలిపారు. వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించడం పార్టీ బలోపేతానికి మరో మెట్టు అంటూ వారు తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి.

**హాస్పిటల్ అభివృద్ధికి సహకరిస్తా.**

**విధులకు తప్పనిసరిగా హాజరు కావాలి.**

**అలసత్వం వహించే వైద్యుల పై చర్యలు తప్పవు.**

**వైద్యశాల నందు సిబ్బంది అంతర్ విభేదాలపై ఎమ్మెల్యే ఫైర్.**

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

నందికొట్కూరు ఏప్రిల్ 8 పల్లె వెలుగు ) ప్రజలకు అందించే వైద్య సేవలు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది మధ్య అంతర్ కలహాలతో ప్రజల కందించే వైద్య సేవలపై అలసత్వం ఇస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజా ప్రయోజనాల కోసం వైద్యశాల అభివ ృద్ధికి మరింతగా సహకరిస్తానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ నందు జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశం కు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందఠరేగా ఆయన వైద్యశాల నందు రోజువారీగా ప్రజలకు అందుతున్న వైద్య సేవల నమోదు రిజిస్టర్ పరిశీలించి వాటి వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలను మరింతగా విస్త ృతపరచాలని అందుకు వైద్యశాల నందు అందిస్తున్న వైద్య చికిత్సలను ప్రజలకు విస్త ృత అవగాహన కల్పించాల్సిన అవసరం అన్నారు. అదేవిధంగా హెల్త్ సెంటర్ నందు వైద్యుల, సిబ్బంది మధ్య అంతర్ కలహాలు విభేదాలు ఉన్నాయన విషయం తమ దృష్టికి వచ్చిందని అలాంటి సంఘటనలు ఏమైనా పునరావ ృతం అయితే వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వైద్యశాలలో పని చేసే స్టాఫ్ నర్సుల పనితీరు సరిగా లేదని వారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వైద్యశాలకు వచ్చే రోగులపై అలసత్వం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హెల్త్ సెంటర్ నందు సమస్యలు ఏమైనా ఉంటే తమ ద ృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కారానికి క ృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. నేడు పూట మీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందుకెళ్తున్నారు అన్న విషయాన్ని గమనించాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది శాలువతో పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో వైద్యాధికారిణి సరిత, సిహెచ్ఓ నాగేశ్వరి, హెూమియోపతి వైద్యాధికారిని మాధవి,తహసిల్దార్ శ్రీనివాసులు , ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాల్ , గ్రామ సర్పంచ్ దానమ్మ, ఫార్మసిస్ట్ ప్రవీణ్ కుమార్, రాజు , మరియు పంచాయతీ కార్యదర్శి శాంతయ్య,టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, గ్రామ నాయకులు ఉదయ్ కిరణ్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, జయరామిరెడ్డి, ఖలీల్ బేగ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు జయకర్, అనిల్ మరియు గ్రామ మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం..



మహానంది ఏప్రిల్ 08పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం విద్యుత్ వెలుగులతో శోభను సంతరించుకుంది.త ృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సందఠరేగా ఆలయ కమిటీ,శ్రీవారి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం అంతటా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విరజిల్లుతున్నాయి.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ రంగురంగుల దీపాలతో చూపరులను కనువిందు చేస్తున్నాయి.ఆలయ ముఖద్వారాన్ని పూలతో సర్వంగ సుందరంగా అలంకరించారు.



# దొంగల అరెస్ట్,5 లక్షలు పల్సర్ మోటర్ సైకిల్ స్వాధీనం.



ఏలూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రెండు డిక్కీ దొంగతనాలుకేసులలో నిందితులను గుర్తించి, వారి వద్ద నుండి ఐదు లక్షల రూపాయలు మరియుఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ కే. ప్రతాప్ శివ కిశోర్, ఆదేశాల మేరకు డి.ఎస్.పి, డి శ్రావణ్ కుమార్, పర్యవేక్షణలో, సీఐలు కోటేశ్వరరావు ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్, సిహెచ్ . రాజశేఖర్, సీసీస్ పోలీస్ స్టేషన్ మరియు ప్రత్యేక బ ృంద సభ్యులు ఎస్సై పి రాంబాబు, ఎస్ఐపి అప్పారావు 3 టౌన్ పోలీస్ స్టేషన్, సీసీస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో ప్రత్యేక బ ృందాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మరియు నేరాలు జరిగిన తీరు సీసీ ఫుటేజ్ ల ద్వారా బట్టి నిందితులను గుర్తించి, ముద్దాయి లను 7 తేది సోమవారం నాడు ఏలూరు మినీ బైపాస్ పెదపాడు. బ్రిడ్జి వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు కేసులలో 5, లక్షల రూపాయలు, మరియు పల్సర్ మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందఠరేగా ముద్దాయి ల వివరాలు. తెలుపుతూ.షేక్ గాల్సిద్ ఏ సాహిద్ %బా/శీ% జైన వలి, వయస్సు-29 మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

2.బొంతు రాజశేఖర్ రెడ్డిఏ అమూల్ రెడ్డి, %o/శీ% వయస్సు-27 చిలుకూరి వారి గూడెం, మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా. ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటు పడడం తో డబ్బులు అవసరమయి బ్యాంకుల వద్ద నిలబడి ఎవరైతే బ్యాంకు నుండి డబ్బులు విత్ డ్రా చేసి తీసుకుని స్కూటీ డిక్కీలో పెడుతున్నారో వాళ్లను వెంబడించి స్కూటీ పార్క్ చేసిన తర్వాత స్కూటీ డిక్కీ తెరిచి డబ్బులు దొంగిలించడం, అదేవిధంగా ఎవరైనా ఒంటరిగా డబ్బులతో ప్రయాణించడం గమనించి వారిని అనుసరించి మార్గ మధ్యలో వారిని



చంపుతామని జలుం ప్రదర్శించి వారి వద్ద నుండి బలవంతం గా డబ్బులు తీసుకుని దొంగతనం పాల్పడడం చేస్తున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, 3 టౌన్ ఎస్ఐ పి రాంబాబు, ఎస్సై పి అప్పారావు హెచ్ సి ఓం ప్రకాష్ మరియు సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆహామాద్, రాజ్ కుమార్, రజని, రామక ృష?, జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు.

### మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 07: మండల పరిధిలో బసవన్నల్లి, కే.శివరం, అలద పల్లి, హల్కూర్, హేమావతి, వీరాపురం గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు . ఈ సందఠరేగా తెదేపా మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ,మాజీ ఎంపీపీ క ృష?మూర్తి ,రామిరెడ్డి, మారుతి ప్రసాద్ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా పీర్, నాగరాజు ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప వీరాపురం గ్రామంలో కేక్ కట్ చేసి, దేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు, అభిమానులకు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరాపురం డీలర్ రమేష్ ,మాజీ డీలర్ రఘు, రంగన్న, అనిమినేటర్ నాగ రాజు, దేవరాజు, సిద్దేశ్వర, భరత్, ఈశ్వరప్ప, శివకుమార్, బద్రి, మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి ఈ ఎస్ ఆసుపత్రిలో మధుమేహ వైద్య శిబిరం



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ఏప్రిల్ 8 : కుప్పం పిఈ ఎస్ ఆసుపత్రి లో చిన్నపిల్లల విభాగము నందు చిన్నపిల్లల మధుమేహం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పి ఈ ఎస్ ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్ సుబ్రహ్మణ్య, చిన్నపిల్లల విభాగాధిపతి డా. రాజేంద్ర నాయుడు మంగళవారం తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ... పిఈ ఎస్ ఆసుపత్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దొరస్వామి ఆశయం మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఆసుపత్రి నందు ప్రతి బుధవారం బెంగళూరుకు చెందిన ప్రముఖ ఎండోక్రనాలజిస్ట్ డాక్టర్ సుష్మ పర్యవేక్షణలో చిన్నపిల్లల మధుమేహ వ్యాధికి అత్యాధునిక వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రస్తుతం చిన్న పిల్లల విభాగములో 30మంది పిల్లలకు మధుమేహ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లల మెరుగైన జీవన నాణ్యతను పొందుటకు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.కన్నుల విందుగా ఆలయ వీధులలో సాగిన ఈ రథయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చారు.రథయాత్రలో భక్తులు పాల్గొని రథాన్ని దర్శించుకున్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించాలి.

### వి రఘురామమూర్తి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.



నందికొట్కూరు ఏప్రిల్ 8 ( పల్లె వెలుగు పార్లమెంట్ ఉభయ సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం తగదని, ప్రభుత్వం తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురామమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని మంగళవారం పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్క్ నందు సిపిఐ మరియు ఏపీ మహిళా సమైక్య అధ్యక్షురాలు రజితమ్మ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ గురువారం ఉదయం 11 గంటలకు పట్టణంలో నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు , ర్యాలీలో పెద్ద ఎత్తున బడుగు బలహీన వర్గాల ప్రజలు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజీద్మియ, రహమతుల్లా, వెంకటేశ్వర్లు, పోచయ్య, శ్రీరాములు, మహిళా సమైక్య నాయకురాలు యశోదమ్మ, రమణమ్మ, గౌండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం

### మండల సర్వసభ్య సమావేశంకు హాజరుకాని ఎంపీటీసీ,సర్పంచులు

### కోరం సభ్యులు లేక సర్వసభ్య సమావేశం వాయిదా

మహానంది ఏప్రిల్ 08 పల్లె వెలుగు - మహానంది మండలం సర్వసభ్య సమావేశం కోరం సభ్యులు హాజరుకానందున వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో, మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన నిర్వహించేందుకు అధికారులు నిర?యించారు.ఈ మేరకు ఉదయం 10 :30నిమిషాలకు ప్రారంభం కావలసి ఉండగా,11:30 నిమిషాలకు కూడా కోరం సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.ఎంపీపీ,పలువురు అధికారులు హాజరైనప్పటికీ సమావేశం ప్రారంభం కాకపోవడంతో వారంతా వెనుదిరిగారు.గ్రామాల్లోని ప్రజల సమస్యలను అధికారుల ముందు ప్రస్తావించి, సమస్యలను పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం వారి చిత్తశుద్ధిని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




## 'పురమిత్ర' యాప్ ద్వారా మునిసిపల్ సేవలు పొందండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మునిసిపల్ సేవలు పొందవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా మున్సిపల్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ను రూపొందించిందని తెలిపారు. ఈ యాప్ నగర పాలక సంస్థకు సంబంధించిన వివిధ సేవల కోసం మరియు సమస్యలను పరిష్కరించేలా నగర ప్రజలకు కార్యాలయాల చుట్టూ ఇక తిరగాల్సిన పని లేకుండా "పుర మిత్ర " యాప్ లో ఒక ఫోటో ద్వారా మరియు "చాట్ బాట్ " నుంచి వాయిస్ ద్వారా పిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ సమస్యలన్నీ సంబందిత అధికారులకు వెంటనే అందుతాయని, నగర ప్రజలకు సమస్యలను వెంటనే తిర్చేలా ఈ పుర మిత్ర " యాప్ పనిచేస్తుందని తెలిపారు. కాబట్టి నగరప్రజలు మీ స్మార్ట్ ఫోన్లో "ప్లే" స్టోర్ నుంచి పుర మిత్ర " యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. మీ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన అవ్వగానే ఓటిపి వస్తుందని, దీన్ని ఎంట్రి చేయగానే యాప్ సేవలు అందుబాటులో కి వస్తాయని తెలిపారు. నగర ప్రజలందరూ ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని నగరపాలక సేవలు పొందాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో కోరారు.


## జిల్లాకు మంజూరైన సిఎస్ఆర్ ప్రజలతో పనులను త్వరితగ తినపూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8, పల్లె వెలుగు వివిధ కంపెనీల నుండి జిల్లాకు మంజూరైన సిఎస్ఆర్ ప్రజలతో పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో ఆదేశించారు మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సి.ఎస్.ఆర్ ఫండ్స్ వినియోగంపై జూమ్ కానారేన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్, రోడ్లు, రోడ్ కమ్ డ్రైన్స్, డయాలసిస్ యూనిట్లు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దత్తత గ్రామమైన పీఎం లంకలో పీఎం సూర్యగర్ పథకం ద్వారా 100 ఇళ్లకు సోలార్ ప్యానల్స్ అమరిక, తదితర పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. బెల్ కంపెనీ రూ.70 లక్షలు, ఎన్ఎండిసి రూ.8.60 కోట్లు, బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ రూ.2.50 కోట్లు సిఎస్ఆర్ ఫండ్స్ కింద జిల్లాకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఫండ్స్ ను వివిధ శాఖల ఆధ్వర్యంలో గుర్తించిన పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కానారేన్స్ లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కంతి పూడి శ్రీనివాసరావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి సూర్య నారాయణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఇ రఘునాథ బాబు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, ఏపీ ఎమ్ ఐ డి సి ఈఈ, పాల్గొన్నారు. ..

# జీసస్ టెంపుల్ మినిస్ట్రీస్ ట్రస్ట్ వారి ఉచిత కంటి వైద్య శిబిరము

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8 సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్లుగా జీసస్ టెంపుల్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యం లో మీ కంటి సమస్యలు పరిష్కారానికై ఆర్కే కంటి హాస్పిటల్ ఎమ్మిగనూరు వారి సహకారంతో ఉచిత నేత్ర శిబిరము నిర్వహించి చున్నాము కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనచో ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ ఉచితముగా చేయుదురు అలాగే అవసరమైతే చుక్కల మందులు ఇవ్వబడును కావున ఈ సదవకాశాన్ని ఎమ్మిగనూరు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతంలో వారు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయుచున్నాము




**స్థలము జీసస్ టెంపుల్ కలగోట్ల రోడ్డు ఎమ్మిగనూరు**

ఏప్రిల్ 10వ తారీఖు గురువారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు లబ్ధిదారులందరూ కంటి పరీక్షలు నిర్వహించి చున్నారు. డాక్టర్ హేమంత్ గారు ప్రముఖ కంటి వైద్య శిబిర నిపుణులు విచ్చేయుచున్నారు కావున గ్రామీణ పట్టణ ంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయుచున్నాము ముఖ్య గమనిక: ఆధార్ కార్డ్ మరియు ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావలసిందిగా తెలియజేయుచున్నాము

**మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును**

నిర్వహించువారు జీసస్ టెంపుల్ మినిస్ట్రీ ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ రెవరెండ్ గుమ్మల సోలోమాన్ మీడియా ముఖంగా తెలియజేయడమైనది వివరముల కోసం సంప్రదించండి సెల్ నెంబర్ 8309430810,9848868642

## 4 వార్డ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08 . పల్లె వెలుగు :నంద్యాల టౌన్ 4 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మజీద్ ఆధ్వర్యంలో 4 వార్డ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఉషో?గ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు . నంద్యాల 4 వార్డు లో ప్రజల దాహార్తిని తీర్చేల చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జ్ షేక్ మజీద్ ను అభినందించారు . అలాగే రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో నంద్యాలలోని ప్రధాన కూడళ్ళలో చలువ పందిర్లు మరియు వివిధ ప్రధాన సెంటర్ల నందు చలి వేంద్రాలు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే వివిధ స్వఛరేద సంస్థల సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డియాల రంగ ప్రసాద్ , భాషా ఖాన్ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , ఉప్పరి సురేష్ కుమార్ , బద్రిశెట్టి రవి , చిన్న యూసుఫ్ , చిన్న సలాం , సునీల్ , హల్దీరామ్ , ఆనంద్ కుమార్ , వాహిద , ఖాజ , సోహెల్ , షఫీ ఉల్లా , ఖాదర్ బాషా , అలబ ఖాఫ్ , మాధవరావు , గంగాధర్ , బోరింగ్ భాషా తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన నంద్యాల వరదరాజుల రెడ్డి టిడిపి ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 8 ఎస్.ఎ కాశినాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామం నందు శ్రీ మురుకూటి బాల గురివి రెడ్డి గారి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి తదితరులులి



## అవిడి కాలువ డ్రైన్ పూడిక తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 పల్లె వెలుగు కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసి డ్రైన్ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు,డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూసూరు గ్రామంలో సి సి రోడ్డు పొడగింపు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 8 : కుప్పం నియోజకవర్గం, చెక్కునత్తం పంచాయతీలోని కుప్పం నుంచి మోట్ల చేను ప్రధాన రహదారిలో కూసూరు గ్రామం వద్ద మంజూరైన 90 మీటర్ల సిసి రోడ్డును ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆదేశాల మేరకు మరో 50 మీటర్లు సీసీ రోడ్డును పొడిగించారు. అనంతరం స్థానిక నాయకులు కనకరాజు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి చెక్కునత్తం మణికి క ృతజ్ఞతలు తెలిపారు. చెక్కునత్తం మణి మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వం తోనే అభివ ృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామ గ్రామాన పలు అభివ ృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో నే కొనసాగుతోందన్నారు.

# సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు ముమ్మరం..!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తితిదే ఈఓ జె.శ్యామల రావు, జేఈఓ వీరబ్రహ్మం తోకలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష

కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 8 : పల్లె వెలుగు చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగిన ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, తితిదే ఈఓ జె. శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. అశేష భక్తజన సందోహం మధ్య కన్నుల పండుగగా జరిగే ఈ మహోత్సవానికి.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా హాజరు కానున్నారన్నారు. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ఈ కళ్యాణోత్సవం జరుగుతోందని, అందులో భాగంగా సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సామర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. సంఘటనలు జరగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలపై జరుగుతున్న ఏర్పట్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. తితిదే ఈవో జె.శ్యామల రావు



మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి క ృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయడానికి అధికారులను సన్నద్ధము చేయడం జరిగిందన్నారు. ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర? సహకారాలు అందిస్తున్నామన్నారు. అంతకు మునుపు తితిదే ఈఓ జె. శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మం శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ?ంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలి యుటిఎఫ్



బనగానపల్లె ఏప్రిల్ 8 పల్లె వెలుగు పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతుల విలీనాన్ని వెంటనే ఆపాలని అలాగే ఒకటి నుంచి ఐదు తరగతులు ఉండే పాఠశాలలను కొనసాగించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే సత్య ప్రకాష్ జిల్లా ఆడిట్ కన్వీనర్ యూత్ దస్తగిరి మండల అధ్యక్షులు ఎన్ ప్రతాప్ జిల్లా కౌన్సిలర్ కేఎం నాగరాజు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు బనగానపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు శ్రీ బిసి జనార్దన్ రెడ్డి కి విద్యారంగ సమస్యలను గురించి వివరించి వినతి పత్రం అందించారు. ఈ సందరరేగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులు తమ ద ృష్టికి తెచ్చిన సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ 117 జీవో రద్దు చేస్తున్నట్లుగా జనవరి 9న పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారన్నారు .తల్లిదండ్రుల పూర్తిస్థాయి ఆమోదంతోనే పాఠశాల విద్యారంగంలో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉత్తర్వులు అమలు చేస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుందని అన్నారు ఇచ్చిన డ్రాఫ్ట్ కు పూర్తి వ్యతిరేకంగా మూడు నాలుగు ఐదు తరగతుల పిల్లలను ఇతర ప్రాథమిక పాఠశాలలకు మ్యాపింగ్ చేయాలని పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఏకోపాధ్యాయ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా పదివేలకు పైగా ఉన్నాయని అయితే ప్రభుత్వం ఇప్పుడిచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఏకోపాధ్యాయ పాఠశాలలు 20 వేలకు చేరుకుంటాయన్నారు .నేషనల్ హైవేస్ ,నదులు ,కాల్వలు,రైల్వే ట్రాకులు, ఉన్నటువంటి ప్రాంతాలలో కూడా మ్యాపింగ్ చేస్తున్నారని అలా చేయకూడదని అన్నారు.ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని నియమించాలని, కొత్త డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, ప్రతి హైస్కూల్ కు ఒక ప్రధానోపాధ్యాయుడు ,పి ఈ టి ఉండేటట్లు చేయాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తా మంత్రి అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ కే యం నాగరాజ్ ,మండల కార్యదర్శి వీర కుమార్ రెడ్డి ,పీఎండి హుస్సేన్ ,జిల్లా ఎడిట్ కన్వీనర్ యు దస్తగిరి, ఎన్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం అందించిన పార్టీ ఓటమి చెందడం అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది..



### వైసీపీ మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె ఏప్రిల్ 8 పల్లె వెలుగు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసి ప్రజల అభివ ృద్ధిని కాంక్షించిన వైఎస్ఆర్ పార్టీ 2024 ఎన్నికల్లో ఓటమి చెందడం అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. అన్నారు ఈ ఓటమి తీర్పును ప్రజలు ఇచ్చారా లేక ఈవీఎంలు చేశాయా అనేది ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది అని ఆయన సందేహాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం కొలిమిగుండ్ల మండల వైసిపి కార్యాలయంలో నూతన కార్యవర్గ నియామక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య నేతగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా మండల నూతన కార్యవర్గాన్ని నియమించారు. అనంతరం జరిగిన సమావేశంలో హాజరైన కార్యకర్తలను దూషించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండల వైయస్సార్ పార్టీ నూతన మండల కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పది నెలల కాలంలో టిడిపి కక్ష సాధింపు చర్యలకు ఎదుర్కొని ఎదురొడ్డి నిలబడ్డ ప్రతి వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తకు హాట్సాఫ్ చెబుతున్నానని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వస్తే కార్యకర్తల కోసం 2.0 విధానాన్ని మన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయబోతున్నారని గతంలో ప్రజా సంక్షేమం కోసం కార్యకర్తలను విస్మరించడం జరిగిందని అయితే కార్యకర్తలను విస్మరించడం వలన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని రాబోయే కాలంలో వారిని విస్మరించకుండా వారికి అన్ని విధాల ఆర్థికంగా చేయూతనివ్వాలని మన పార్టీ అధ్యక్షులు తెలిపినట్లు వెల్లడించారు

**సంక్షేమ పథకాలు అనే భ్రమతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం** ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలకు లేనిపోని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు

వైఎస్ఆర్సిపి కార్యకర్తల సంక్షేమమే - వైఎస్ఆర్సిపి పార్టీ ధ్యేయం మని కష్టకాలంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు

**పరిశ్రమలకు ప్రోత్సాహం అందించిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ,** బనగానపల్లె నియోజకవర్గంలో నెలకొన్న సిమెంట్ పరిశ్రమలకు చేయూతనందించి యాజమాన్యాలు పరిశ్రమలు స్థాపించే విధంగా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించింది వైసీపీ పార్టీ మాత్రమేనని అన్నారు. అయితే ఆనాడు పరిశ్రమల అభివ ృద్ధికి సహకరించాలంటూ చేతుల కట్టుకొని ప్రార్థించిన సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు నేడు కూటమి ప్రభుత్వ ఒత్తిడిలకు తలొగ్గి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మేము తిరిగి అధికారంలోకి వస్తే సిమెంట్ పరిశ్రమలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు అదే సమయంలో నాడు సిమెంట్ పరిశ్రమల ప్రజాభిప్రాయ సేకరణకు మోకాలు ఒడ్డిన బీసీ జనార్దన్ రెడ్డి పరిశ్రమల ఏర్పాటును అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు

**పోలీసుల వ్యవహారం ఇలాగే కొనసాగితే పోలీస్ స్టేషన్ ముట్టడి చేస్తాం** మా పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ గ్రామాల్లో అధికారపక్ష హడావిడి కొనసాగేలా చేస్తున్న పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే ఆయా మండల స్థాయిలో పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరించారు నూతనంగా నియమింపబడ్డ కార్యవర్గ సభ్యులు గ్రామాల్లోని కార్యకర్తలను కలుపుకొని పార్టీ విజయానికి క ృషి చేయాలని తెలియజేశారు.



## తొలగించిన ఆశా వర్కర్ విమలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.

### డాక్టర్ అలీమ్ కు వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు.

బేతంచెర్ల ఏప్రిల్ 8 ( పల్లె వెలుగు ). ఆశ వర్కర్ విమల ను విధుల్లోకి తీసుకోవాలని బేతంచెర్ల మండల ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పుష్ప, సుజాత మంగళవారం నాడు బేతంచెర్ల మండలం ఆర్ఎస్. గ్రామము నందున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ అబ్దుల్ అలీమ్ కు వినతిపత్రం ఆశా వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు ) సభ్యులతో కలిసి మంగళ వారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాజకీయ వేధింపుల కక్షతో తొలగించిన ఆశ వర్కర్ విమల ను విధుల్లోకి తీసుకోవాలని బేతంచర్ల మండలం ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు పుష్ప, సుజాత కోరారు. బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమం మంగళవారం నాడు చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూనంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కొత్తపల్లె గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ విమలను అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు పిహెచ్సి కమిటీ వేసి, తొలగిస్తున్నామని తీర్మాన చేసి, అనవసరంగా తొలగించడం సరైనది కాదని వారన్నారు. ఆశ వర్కర్ విమల 16.5.2023 తేదీ డ్యూటీలో చేరింది. అప్పటినుండి నేటి వరకు గ్రామంలో గరవేతులు, బాలింతలు, చిన్నారులకు మరియు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరిగిందని,అక్కడి ప్రజలు చెప్తున్నారు. అయితే రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో వారి సంఘీతులకు ఆశ వర్కర్ ఉద్యోగం ఇప్పించడానికి స్వార్థంతో విమలను తొలగించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. తొలగించిన ఆశ వర్కర్ విమలను తక్షణమే వీధుల్లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, వివో ఏ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు చేస్తామని అన్నారు. అనంతరం డాక్టర్ అబ్దుల్ హాలీం కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతమ్మ, నాగమ్మ, ధనలక్ష్మి, లక్ష్మీదేవి, పుష్పావతి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

**మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సు సర్వీసులు**

**రాబోయే నాలుగు సంవత్సరాలలో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

కడప(రాయచోటి) చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 8 పల్లె వెలుగు ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సెంటర్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 12 నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 3, సూపర్ డీలక్స్ లు, 2, అల్ట్రా డీలక్స్ లు, 5, ఎక్స్ప్రెస్ లు, 2, పల్లె వెలుగు బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. రాబోయే రోజులలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన రవాణా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతుందన్నారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో 2000 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి తెచ్చి ఆర్టీసీ అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో మరో 300 ఆర్టీసీ నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీ కార్మికులకు నైట్ అలవెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు. ప్రజల సంక్షేమం కోరే మంచి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన





బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను మంత్రిపరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్టీసీ డిపో మేనేజర్ ధనుంజయ, రీజనల్ మేనేజర్ రాము, మదనపల్లె పీలేరు రాజంపేట డిపో మేనేజర్లు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల ముల పెద్దమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు ఒక్క రోజులో వచ్చిన ఆదాయం..





పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మూల పెద్దమ్మ అమ్మవారికి తాత్కాలిక హుండీల ద్వారా మొదటి మంగళవారం సందర్భంగా94886 రూపాయలు వచ్చిన ఆదాయం, గత సంవత్సరం మొదటి వారంలో 27473 రూపాయలు గతంలో వచ్చిన ఆదాయం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమ్మవారికి వచ్చిన ఆదాయం 67413, రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఈవో రామలింగ రెడ్డి ముల పెద్దమ్మ కమిటీ దేశం రమణారెడ్డి, టిడిపి యువ నాయకులు దేశం నరేందర్ రెడ్డి, తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి, రామసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులు అరెస్టు



మహానంది ఏప్రిల్ 08 పల్లె వెలుగు – రామ పుల్లయ్య అనే వ్యక్తిపై హత్యాయత్నం కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నంద్యాల తాలూకా రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన మెహతాజ్ అనే మహిళ గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామానికి చెందిన వడ్డే రామ పుల్లయ్య అనే వ్యక్తితో కలిసి వెళ్లిపోయిందని తెలిపారు. వారు ఇరువురు మదనపల్లిలో ఉండగా గుర్తించి ఆమె తండ్రి ముల్లా కరిముల్లా,భర్త రసూల్,తల్లి ఫాతిమా ,కలిసి అక్కడినుండి కారులో మెహతాజ్ సహా తీసుకొని రాగా పథకం ప్రకారం ఆమె తల్లి,తండ్రి,భర్తతో పాటు మెహతాజ్ కలిసి ఈ ఏడాది ఫిబ్రవరి 22 న రాత్రి దాదాపు 11 గంటల సమయంలో రామ పుల్లయ్యను మహానంది మండలంలోని శ్రీనగరం గ్రామం సమీపంలోని అరటి తోటలోనికి చంపాలని ఉద్దేశంతో తీసుకొని పోయి నలుగురు దాడి చేసి కత్తితో పొడిచి గాయపరిచి మరణించారని వదిలిపెట్టి పోయినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఆరోజు మహానంది పోలీసులకు సమాచారం రావడంతో బాధితుడుని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు .ఈ సమావేశంలో మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి మంగళవారం మూల పెద్దమ్మ అమ్మవారికి పోటెత్తిన జన ప్రవాహం.

**ట్రాఫిక్ సమస్యను నియంత్రించిన గడివేముల పోలీస్ సిబ్బంది**



పల్లె వెలుగు గడివేముల.. నంద్యాల జిల్లా గడివేముల పండుగ తర్వాత శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారికి ఉగాది పండుగ తర్వాత మొదటి మంగళవారం సందర్భంగా పోటెత్తిన జనసముద్రం. అమ్మవారి నమ్ముకున్న భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంల మరియు నమ్మినవారికి కొలిచేవారికి నమ్మిన తల్లిగా భావించి అమ్మవారిని ఇతర జిల్లాల నుంచి ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులకు అమ్మవారికి పూజ పురస్కారాలు అందించేందుకు పండుగ తర్వాత మొదటి మంగళవారం సందర్భంగా పోటెత్తిన భ క్తాదులు, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గడివేముల పోలీస్, సిబ్బంది మరియు ఎస్సై నాగార్జున రెడ్డి,సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు క్యూలైన్లు, గురించి మరియు ట్రాఫిక్ సమస్యలు ఎలాంటి అంతరయం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారి ఈవో రామలింగారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, రామ సుబ్బయ్య, నరేంద్ర నాథ్ రెడ్డి, అమ్మవారి దర్శనము కొరకు భక్తులు మొదలువారు వారు పాల్గొన్నారు..



## ప్రకృతి విధ్వంసానికి నష్టపోయిన అరటి తోట రైతు.

**నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకొన్న బాధిత రైతులు**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 8 పల్లె వెలుగు ) వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్ , పిట్టల పిట్టల నారాయణకు చెందిన పాలంపేట రోడ్ లోనే కొగ్గాని కుంట పక్కన గల పొలంలో మూడు ఎకరాలు అరటి తోట సాగు చేస్తున్నారు నిన్న వచ్చిన సుడి గాలి విధ్వంసానికి ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు అరటి తోట పూర్తిగా కుప్పకూలిపోవడం జరిగింది చేతికొచ్చిన పంట నష్టపోవడంతో బాధిత రైతులు పిట్టల నారాయణ పిట్టల సురేష్ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు మంత్రి సీతక్క గారు కరుణించి ఆదుకొని మూడు ఎకరాలకు గాను ఆరు లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు మంత్రి సీతక్క గారిని వేడుకుంటున్నారు హార్టికల్చర్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు కుప్పకూలిపోయిన అరటి తోటను సందర్శించి తగు రిపోర్టు పంపగలరని వేడుకుంటున్నాము

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు :సీఐ యుగంధర్







ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 8 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణ పట్టణంలోని పి చింతకుంట్లలో మంగళవారం సాయంత్రం నూతన సిఐ యుగందర్ గా పర్యటించి ప్రజలతో, గ్రామసభ నిర్వహించి ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్కా,నాటు సారా, బెల్ట్ షాపులు గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని ఏదైనా సమాచారం ఉంటే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని సీఐ యుగంధర్ విజ్ఞప్తి చేశారు అలాగే ఫ్యాక్షన్ వల్ల జరిగే నష్టాల గురించి మరియు సైబర్ క్రైమ్ గురించి శాంతి భద్రత విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చింతకుంట్ల లో జరిగిన గొడవల పరిణామాలన్నీ తనకు తెలుసునని ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని ప్రాంతాలలో పని చేశానని కనుక గొడవలకు ఫ్యాక్షన్లకు దూరంగా ఉంటూ కుటుంబంతో తమ పిల్లలను మంచి చదువులు చదివిస్తూ వారి బాటలకు పునాదులు వేయాలని వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలని కుటుంబంతో సుఖశాంతులతో కలిసి ఉండాలని అలాకాకుండా మా పని మేము చేస్తాము గొడవలు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని ఆళ్లగడ్డ సిఐ యుగంధర్ హెచ్చరించారు. ఎస్సై షేక్ నగీనా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మారమ్మ దేవి కి హారతి ఉత్సవాలు



అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 08. మండల పరిధిలో వలస గ్రామంలో వెలిసిన పురాతన కాలము నాటి శ్రీ మారెమ్మ దేవి ఆలయం. శ్రీ మారెమ్మ దేవికి మంగళవారం మహిళలు హారతులతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయము నుండి అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, తదితర పూజలు అర్చకులు నిర్వహించారు భక్తులు తెచ్చిన పూలతో శ్రీ మారమ్మ దేవిని అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు హారతులతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా శ్రీ మారమ్మ దేవి ఆలయం చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. సాయంత్రంవచ్చిన భక్తాదులకు బంధుమిత్రులకు విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి విందు భోజనానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఎ చంద్రశేఖర్ గారు**



పల్లె వెలుగు జహీరాబాద్ ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తండాలో జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు.... టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధనలక్ష్మి గారు... మరియు మండల అధ్యక్షులు మొహమ్మద్ మాక్సూద్ గారు... ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండా రెడ్డి గారు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి గారు, మాజీ కో ఆప్షన్ నెంబర్ హర్షద్ జమా పటేల్ గారు, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపు దారులకు సువర్ణ అవకాశం..

**కమిషనర్ పి. కిషోర్**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 8 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కిషోర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులకు మరో సువర? అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు (%+.ా వీం.చీశీ%. 267, తేదీ:04 .04.2025), 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాపర్టీ టాక్స్ ఏక మొత్తముగా చెల్లింపు చేసిన వారికి ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్నులపై 5% శాతం మినహాయింపు ఈ నెలాఖరు వరకు వరకు ఇవ్వబడుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కిషోర్ విజ్ఞప్తి చేశారు.

## మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 8 పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా యెమ్మిగనూరు మండలంలోని సొగనూరు, కలగట్ల గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఫీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %ఖీు% నాగేష్,గిడ్డయ్య, %ఖ% కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.



## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 8 ( పల్లె వెలుగు ) గోవిందరావుపేట మండలం లోని వివిధ గ్రామాలలో వడగండ్ల వా నతో దెబ్బతిన్న ఈదురు గాలులతో దెబ్బతిన్న ఇళ్లను సిపిఎం పార్టీ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ నిన్న పడిన వడగండ్ల వానకు వందలాది ఎకరాలలో పంట పూర్తిగా దెబ్బతిన్నదని కోతకొచ్చిన పొలాలు ఎకరాకు పెట్టుబడి 30 నుండి 40 వేలు పెట్టుబడి పెట్టి తీరా కోసే టైంలో వడగళ్ల వాన రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని పేర్కొన్నారు అంతే కాకుండా పెద్ద ఎత్తున వచ్చిన ఈదురుగాలులతో అనేక ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని మండలంలో మామిడి తోటలు 100% దెబ్బతిన్నాయని పేర్కొన్నారు వరి పంటకు ఎకరాకు 50,000, మామిడి తోటకు ఎకరాకు 50,000, పూర్తిగా దెబ్బ తిన్న ఇండ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సత్వరమే వ్యవసాయ అర్టికల్చర్ రెవెన్యూ సిబ్బంది దెబ్బతిన్న పంటలను ఇండ్లను సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు జిల్లా నాయకులు తీగల ఆదిరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు సిపిఎం జిల్లా నాయకులు గుండు రామస్వామి, రైతులు మట్ట వెంకట, పాపిరెడ్డి బాదావత్ బాలు, శివ నాయక్ ,శివరామకృష?, ఈశ్వర్ రావు ,తుమ్మల సుధాకర్ రెడ్డి, బైరి కొండల్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు

## అహోబిలంలో ఘనంగా ఏకాదశి పర్వ దిన వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 8 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మంగళవారం చైత్ర ఏకాదశి (కామద ఏకాదశి) పర్వదినంను పురస్కరించుకొని ఆలయంలోని మూలవిరాట్ శ్రీ ప్రహ్లాదవరద స్వామి, శ్రీ అమృతవల్లి అమ్మవార్లకు వేదపండితులు విశేష పూజలను నిర్వహించారు. దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పీఠంపై అలంకరించి కలశ జలాలతో అభిషేకం, తిరుమంజనం నిర్వహించారు. శ్రీ స్వామివారి, అమ్మవారి విగ్రహాలను విశేష పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఎగువ అహోబిలం క్షేత్రంలో కూడా శ్రీ జ్వాలా నరసింహస్వామి చెంచులక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ స్వామిని దర్శించుకున్నారు.

# వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.





**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలి**

**వడగండ్ల వర్షంతో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఐదు లక్షల రూపాయలు తక్షణ సాయం అందించాలి**

**బడే నాగజ్యోతి**

**మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 08(పల్లె వెలుగు ) ములుగు జిల్లాలలో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ములుగు మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలంలోని కోటగడ్డ గ్రామాల రైతులతో కలిసి నష్టపోయిన పంట పొలాలను మరియు ఇండ్లను పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని అని అన్నారు. వడగండ్ల వర్షంతో కూలిపోయిన ఇండ్లకు 5 లక్షల రూపాయలు సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, పలు గ్రామాలలో గాలి బీభత్సం తో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, మిర్చి, రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థికసహాయం అందించాలి. వాతావరణ శాఖ ముందస్తు సమాచారం లేకపోవడం తో భారీగా నష్టపోయిన రైతులు.... ఇంతకుముందు వడగళ్ల వాన నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న భూముల మీద ఉన్న శ్రద్ధ రైతు పండించే పంట భూమి మీద దయ చూపిస్తే బాగుంటుంది. అని అన్నారు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు, ఇది రాజకీయాలు చేయాల్సిన సందర్భం కాదు మానవత ద్ృక్పథంతో రైతులను ఆదుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు, ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, నాం పూర?చందర్, మల్లేష్ గౌడ్, ఐలయ్య, గడ్డం తిరుపతమ్మ, పాల్వాయి మల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొప్పుల శంకర్




కేసముద్రం, ఏప్రిల్ 08 పల్లె వెలుగు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కొప్పుల శంకర్ ఎన్నికయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికలలో మహబూబాబాద్ జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా కొప్పుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా చెదుపల్లి ఐలయ్య, కోశాధికారిగా డి.సునీల్ ఎన్నికయ్యారు.

## పేద ప్రజలపై భారం మోపిన మోడీ సర్కార్: మంద భాస్కర్



కేసముద్రం, ఏప్రిల్ 08 పల్లె వెలుగు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించి మాట్లాడుతూ అధిక ధరలను నియంత్రిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని దీంతో పేద ప్రజలు ఇబ్బందుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసమే ఉజ్వల పథకం ప్రారంభించామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నేడు ఉజ్వల పథకం వినియోదారులను కూడా వదిలిపెట్టలేదని, వారిపై కూడా భారం మోపడం బాధాకరమన్నారు. వాహన దారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్.కె మౌలానా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ల వాన భీభత్సంతో అపార ఆస్తి నష్టం.




**వడగండ్లతో పంటలు నేలమట్టం.**
**గాలి బీభత్సానికి కూలిన ఇళ్ల పైకప్పులు.**
**పలు గ్రామాల్లో అధికారులు పర్యటనలు.**
**ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వేడుకోలు.**

కేసముద్రం, ఏప్రిల్ 08 పల్లె వెలుగు సోమవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన ప్రక ృతి విధ్వంసానికి పరాకాష్టగా మారింది. వర్ష బీభత్సం ప్రజలకు తీరని బాధను మిగిల్చింది. తీవ్రమైన గాలి తుఫానుకు ఇళ్ల పై కప్పులు గాలిలో కొట్టుకుపోయి నిలువనీడ లేకుండా చేసింది. పలు పంటలు వడగండ్ల ప్రతాపానికి నేలమట్టమై పోయాయి. చేతికందిన పంటలు నేలరాలడంతో వరి, మిర్చి, మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. మంగళవారం మండల తహశీల్దార్ దామోదర్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ కేసముద్రం, ధన్నసరి వైస్ చైర్మన్ లు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వర రావు, ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళీ తదితర నాయకులతో కలిసి కల్వల, గాంధీనగర్, రాజీవ్ నగర్ తండ లలో పర్యటించి, పరిస్థితిని పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి వెంకన్న, ఎ ఈ ఓ లు ఆయా గ్రామాలలో నేలమట్టమైన పంటలను పరిశీలించారు. అకాల వర్షంతో ఆగమై నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.









# వర్షంతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో నాయబ్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత.



కేసముద్రం, ఏప్రిల్ 08 పల్లె వెలుగు ఎంసిపిఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వర్షంతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ సోమవారం సాయంత్రం ఈదురు గాలులు, అకాల వర్షంతో వడగళ్ల వాన మూలంగా మామిడికాయలు రాలి పోయాయని, వరి పంటలు, మొక్కజొన్న పంటలు నేలకొరిగి దెబ్బతిన్నాయని, ఇండ్ల పై కప్పులు ఎగిరిపోయిన వారు ఆర్థికంగా నష్టపోయారని, గాలి దుమారంలో నష్టపోయిన బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లోజు రామ్మోహన చారి, దారావత్ రమేష్, ఏఐసీటియు నాయకులు వెన్ను శ్రీరాములు, ముదిగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం



వెల్దండ మండల పరిధిలో రాచూరు గ్రామానికి తూర్పు దిశగా 1.5 కిలోమీటర్ల దూరంలో కాఫీ కంపెనీ కలదు ఆ కంపెనీ వెదజల్లే వాయు కాలుష్యం వల్ల గ్రామం అంతట నల్లగా మసితో కూడిన రేణువులు వ్యాపించు చున్నది దీనివల్ల జంతువుల మనుగడకు ముప్పు సంభవించుచున్నది పంట భూములకు నష్టం వాటిల్లుతుంది మొత్తం నీలిరంగుగా మారి ఆ చుట్టుప్రక్కల జీవులు నీరు త్రాగే పరిస్థితి లేదు కావున వాయు కాలుష్యం మరియు శబ్ద కాలుష్యం నివారించుటకు తగు చర్యలు తీసుకుంటారని తహసిల్దార్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు టీ.చెన్నయ్య, పి .పరశురాములు, మరియు వెల్దండ యువకులు ఈదులపల్లి అనిల్ కుమార్, సిరసనగండ్ల శేఖర్, దాసరి శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గాలి తుఫానుకు కొట్టుకుపోయిన డైరీ ఫాం రేకులు.





కేసముద్రం, ఏప్రిల్ 08 పల్లె వెలుగు సోమవారం కురిసిన వర్ష ప్రతాపానికి రైతులతో పాటు స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న వారు సైతం తీవ్రంగా నష్టపోయారు. స్వయం ఉపాధి కొరకు కల్వల గ్రామానికి చెందిన కొంతం సూర్యనారాయణ డైరీ ఫాం ఏర్పాటు చేసుకున్నాడు. లక్షల రూపాయలతో గేదెలకు, పని వారికి రేకుల షెడ్డు ఏర్పాటు చేయగా సోమవారం నాటి వర్ష బీభత్సానికి షెడ్డు కొట్టుకుపోయింది. దీంతో గేదెలకు, పనివారికి నిలువనీడ లేకుండా పోయింది. తీవ్రంగా నష్ట పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రక్షణ పేరుతో కర్రెగుట్టపై ప్రెషర్ మైన్స్ ఆమర్చి అమాయక ప్రజల ప్రాణాలు బలికొంటున్న సిపిఐ మావోయిస్టులు

**కర్రెగుట్ట భద్రత పై పటిష్టమైన చర్యలు చేపడుతున్న ములుగు పోలీస్**



ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 8 (పల్లె వెలుగు ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలోని దాని ప్రాబల్యం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయింది , మావోయిస్టు పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదు, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎవరు నమ్మడం లేదు, మావోయిస్టు పార్టీ కేవలం తన ఉనికిని చాటుకోవడానికి, ఆ పార్టీ నాయకుల స్వప్రయోజనాల కోసం ములుగు జిల్లాలోని వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోని సరిహద్దు కర్రేగుట్ట ఆటవి ప్రాంతంలో మావోయిస్టుల మతిభ్రమించి రక్షణ పేరుతో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో ప్రెషర్ మైన్స్ పెట్టి వారి ప్రాణాలు బలిగొంటున్నారు. ఈ విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వారు పెట్టిన ప్రేషర్ మైన్స్ వల్ల బలి అవుతున్న అమాయక గిరిజన, గిరిజనేతర ప్రజలపై పోలీస్ ఇనార్మెర్ అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన ప్రేషర్ మైన్స్ వలన కర్రేగుట్ట పైకి పశువులను మెపటం కోసం వెళ్లిన ముకునూర్ పాలెం గ్రామానికి చెందిన మూగ, చెవిటి వ్యక్తి అయినా సోయం పెంటయ్య మరియు వేదురు బొంగుల కోసం వెళ్లిన కొంగల గ్రామానికి ఇల్లందుల ఏసు ఈ ఇద్దరు చనిపోగా, దైవ దర్శనం కోసం వెళ్లిన చొక్కాల గ్రామానికి చెందిన డ్రా సునీత మరియు చేపల వేటకు వెళ్లిన అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్ మరియు వంట చెరుకు కోసం వెళ్లిన ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల క ృష?మూర్తి తీవ్రగాయాలపాలైనారు. పౌర హక్కుల సంఘాలు ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా మావోయిస్టుల చర్యలను ఖండిచాలని వారిని కోరడం జరుగుతుంది. ములుగు జిల్లా మరియు బీజాపూర్ జిల్లా సరిహద్దులలోని వివిధ గ్రామాల గిరిజన మరియు గిరిజనేతర ప్రజలు పూర్తిగా అటవీ ఉత్పత్తులపై మరియు పశువుల పెంపకం పై ఆధారపడి వారి జీవనం కొనసాగిస్తూ ఉంటారు, వారు నిత్యం తిరిగే ప్రదేశాలలో మావోయిస్టులు ప్రెషర్ మైన్స్ ఆమర్చి వారి జీవించేహక్కు ను కాలరాస్తున్నారు, సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ప్రెషర్ మైన్స్ ను వెంటనే వారు వాటిని తొలగించాలి, సరిహద్దు గ్రామాలలోని ప్రజలు ఎవరు భయపడకూడదు అని ప్రజల భద్రతపై ములుగు పోలీస్ పటిష్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకుంటుందని, నిత్యం బాంబు నిర్వీర్యం చేసే బ ృందాలతో కర్రేగుట్ట పై తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చినట్టువంటి ప్రేషర్ మైన్స్ ఎప్పటికప్పుడు తొలగిస్తుందని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఆటవి ప్రాంతంలో మైన్స్ కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ములుగు ఎస్పీ తెలియజేసినారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం.

**రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 8 (పల్లె వెలుగు అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.** అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com